తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0 7 0
ఆంధ్రగ్రంథమాల,
6,7, తంబుశెట్టివీది, మద్రాస్.

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
(పంచమ ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
వెల రు. 4-0-0. పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్రగ్రంథమాల,
6,7, తంబుశెట్టివీది, మద్రాస్.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 286 THURSDAY 19th JANUARY 1950 వెల ఒకఅణా } Founder: K. NageswaraRao

ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య ప్రస్తుతానికి బుట్టదాఖలైనట్లే!

జనవరి 26 లోపుగా షెడ్యూలులో పేరునమోదుచేయడంకూడా సాధ్యపడదట

మండలి అధ్యక్షపదవినుంచి చైనాప్రతినిధితప్పకోవాలనే యుగోస్లావియా తీర్మానానికి ఓటమి: రష్యాగైర్ హాజర్

లేక్‌సక్సెస్, జనవరి 17: జాతీయ చైనా ప్రతినిధి డా॥ టి. యఫ్. ట్సియాంగ్ అధ్యక్ష పీఠాన్నుంచి వైదొలగాలని కోరుతూ యుగోస్లావియా తెచ్చిన తీర్మానాన్ని భద్రతామండలి నిరాకరించింది.

తీర్మానానికి ప్రతికూలంగా ఆరు ఓట్లు, అనుకూలంగా ఒక ఓటు వచ్చినవి. మన్గోలు మనుష్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. అంతక్రితం, ట్సియాంగ్ మండలి అధ్యక్ష స్థానంనుంచి దిగాలని రష్యా గెచ్చిన తీర్మానాన్ని ముందుగా చర్చించాలనే యుగోస్లావియా సూచించగా ఆ సూచనను గూడా భద్రతామండలి త్రోసిపుచ్చింది. యీ వేళ మండలిలో సోవియట్ రష్యా స్థానం ఖాళీగానే ఉన్నది. జాతీయ చైనా ప్రతినిధి డా॥ ట్సియాంగ్ అధ్యక్షస్థానం నుంచి తొలగేవరకూ మండలి సమావేశంలో పాల్గొనేదే లేదని చెప్పి, సోవియట్ ప్రతినిధి డా॥ జాకోబ్ మాలిక్ క్రితం శుక్రవారంనాడు మండలినుంచి నిష్క్రమించాడు.

తరువాత ఆయుధ విసర్జన, సైన్యాల పరిమితి వీటికి సంబంధించిన అంశము చర్చకు వచ్చింది. వివిధ దేశాల ఆయుధాలను లెక్క కట్టాలని మండలి తీర్మానించింది. ఈ అంశంపై అగ్రరాజ్యాలమధ్య యింతవరకూ ఒప్పందం కుదరకుండా ఉన్నప్పటికీ ఆయుధాలను లెక్క కట్టే విషయం "కన్వెన్షనల్ ఆయుధసంఘం" పరిశీలించాలని మండలి శిఫార్సు చేసింది.

యుగోస్లావియా ప్రతినిధి యీశిఫార్సు పొందుపరుపబడిన తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, మండలిలో రెండు అగ్రరాజ్యాలు (ఒకటి కమ్యూనిస్టు చైనా, రెండవది రష్యా) పాల్గొనకుండా ఉన్నప్పుడు యీ తీర్మానంపై తాము ఓటుచేయజాలమని చెప్పాడు.

మండలిలో సభ్యుల అర్హతానర్హతలకు సంబంధించిన నరసింగరావుగారి తీర్మానమును, నిపుణ సంఘ పరిశీలనకు నివేదించుటకు భద్రతామండలి తీర్మానించింది.

మండలిలో యే రాజ్యానికైనా ప్రాతినిధ్యం వహించగల అర్హతఉన్నదాలేదా? అన్న సమస్య ఉత్పన్నమైనప్పుడు, ఆ సమస్యను భద్రతామండలి నిర్ణయానికి ప్రతిపాదించేముందు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వ రాజ్యాల అభిప్రాయం తెలుసుకోవాలని, మండలి నియమ నిబంధనావళిలో ప్రాతినిధ్యార్హత సూత్రమును పవరిస్తూ నరసింగరావుగారు తీర్మానం ప్రతిపాదించారు.

ఒక నెలరోజులలోగా యీ తీర్మానంపై తమ అభిప్రాయ మివ్వవలసిందని నిపుణ సంఘాన్ని భద్రతామండలికోరినది.

కంచుమర్రు మునసబు యింటిపై కమ్యూనిస్టులదాడి

తణుకు, జనవరి 17: మొన్నరాత్రి ఈ తాలూకా కకచుమర్రు గ్రామ మునసబుగారి యింటిపై షుమారు 100 కమ్యూనిష్టులు, రివాల్వర్లు, లాఠీలు మున్నగు మారణాయుధాలతో దాడి చేసి, యింటిలోని సామాన్లు పాడుచేసి, ఇనుపపెట్టె తెరచి, డబ్బును యితర బంగారవస్తువులను దోచుకున్నట్లు తెలియవచ్చినది. మునసబుగారు అదృష్టవశాత్తు ఊరులో లేనందువల్ల అపాయానికి లోనుకాలేదని తెలియుచున్నది. దాడిచేసినవారు స్త్రీల జోలికి మాత్రము పోలేదట. ఇనప్పెట్టెపై ద్రావకముపోసి తగులపెట్టినారట. చాలాడబ్బునష్టం, ఆస్తినష్టం జరిగిన దనుచున్నారు. ఈ సంఘటన గ్రామస్థులలో భీతాహం కలిగించినది (స్వ. వి)

అసెంబ్లీ బడ్జెటు సమావేశం

చెన్నపట్నం, జనవరి 18: మద్రాసు అసెంబ్లీ బడ్జెటు సమావేశం ఫిబ్రవరి 27 న ప్రారంభమవుతుంది మతాదాయముల బిల్లు తయారైతే 20 వ తేదీనే అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేయబడుతుంది.

"విభేదాలను విస్మరించి విధ్వంసక శక్తులను ఏకమై ప్రతిఘటించాలి"

సర్దార్ పటేల్ సలహా ఫలితంగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గ సంకల్పం

కలకత్తా, జనవరి 17: కాంగ్రెస్‌లో గల విభేదాలన్నిటినీ విస్మరించి, దేశంలో చెలరేగుతున్న విధ్వంసక శక్తులనూ అవినీతినీ సంయుక్తంగా యెదుర్కోవాలని, కాంగ్రెస్ కార్యకర్తల కందరకు హెచ్చరిక చేస్తూ, పశ్చిమబెంగాలు కార్యవర్గం ఈవేళ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కడచిన వారంలో, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేలుగారు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని చేశారు.

లోగడ కాంగ్రెస్ వర్గాలలోవున్న అన్ని వ్యత్యభేదాలనూ మరచిపోవాలనీ, సర్వులూ కలిసి యేకంగా పనిచేయాలనీ, సంఘ వ్యతిరేక చర్యలను అరికట్టటానికి అవసరమైనా, రాష్ట్రానికి అపఖ్యాతి రాకుండా వుండటానికి అవసరమైనా, ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలనీ, మరొక హెచ్చరిక చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ క్రింద పనిచేస్తున్న అన్ని అనుబంధ సంస్థలూ ఆయా ప్రాంతాలన్నిటిలోనూ బహిరంగసభలు యేర్పాటు చేసి ప్రముఖులైన నాయకులద్వారా కాంగ్రెస్ విధానమును గురించి ప్రజలకు తెలియజేయాలనీ, ప్రజలలో సాన్నిహిత్య మేర్పరచు కోవటానికి ప్రయత్నించాలనీ హెచ్చరించారు. నాలంటీరు దళాలను యేర్పాటుచేసి వాటిద్వారా విధ్వంసకశక్తులను ఎదుర్కోవాలని నిర్ణయించారు.

పశ్చిమ బెంగాలు కార్యవర్గం చేసిన పై తీర్మానాలను వివరించుతూ, అధ్యక్షులు సురేంద్రమోహన్‌ఘోష్, ఈవేళ ఇలా ఒక ప్రకటనచేశారు:

'ప్రస్తుతం పశ్చిమ బెంగాలులో చెలరేగుతున్న కల్లోలం, ప్రజాస్వామిక వాదులకూ, శాంతికాముకులకూ చాలా ఆందోళనా జనకంగా వున్నది. సంఘ వ్యతిరేక శక్తులు ఇలాగే చెలరేగి, అరాచకాన్నీ, కల్లోలాన్నీ వ్యాపింపజేస్తుంటే సామాన్య ప్రజానీకంయొక్క పరిస్థితులను బాగుచేయటానికి అవసరమైన ఏ అభివృద్ధి కార్యక్రమాన్నీ అమలుజరపటానికి వీలుండదు. ఈ క్లిష్టతరుణంలో కాంగ్రెసు వాదులంతా ఏకమై ఒకే ఒక మాటమీద నిలబడిపోరాడి తీరాలి.

'ఎంతో అనారోగ్య స్థితిలో వుండి కూడా సర్దార్ పటేలు మనరాష్ట్ర పరిస్థితి స్వయంగా తెలుసుకోవటానికి ఇక్కడికి వచ్చారు. మన మహానాయకులైన పటేలు, నెహ్రూలు చెప్తున్న హెచ్చరికలను మనం శిరసావహించి ప్రవర్తించితే ఈ రాష్ట్రంలో విధ్వంసకశక్తులేవీ తలయెత్తనంగా చేయగలం' అని ప్రకటించారు.

కాశ్మీర్ సమస్యపై మెక్నాటన్ నివేదిక: వచ్చే బుధగురువారాలలో భద్రతామండలి చర్చించే సూచన

లేక్‌సక్సెస్ జనవరి 17: కాశ్మీర్ సమస్యను చర్చించుటకు భద్రతామండలి యే తేదీన సమావేశమయ్యేది, మండలి అధ్యక్షుడు డా॥ ట్సియాంగ్ రేపు ప్రకటిస్తాడని తెలియవచ్చింది. కాశ్మీర్ సమస్యపై, ఇండియా పాకిస్థాన్ ప్రతినిధివర్గాలతో తాను జరిపిన సంప్రదింపుల సారాంశాన్ని నివేదిక రూపంలో జనరల్ మెక్నాటన్, మండలికి సమర్పిస్తాడు.

మెక్నాటన్ నివేదిక పూర్తి అయిందని, పీలైనంత త్వరలో కెనడాకు తిరిగిపోవాలని ఆయన అభిలషిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈయన, కెనడా అమెరికా సంయుక్తరక్షణ సంఘంలో సభ్యుడుగా నియోగింపబడినారు. కెనడా వెళ్ళి యీ కొత్త ఉద్యోగాన్ని స్వీకరిస్తారు.

కాశ్మీర్ సమస్యపై చర్చ సందర్భంలో మెక్నాటన్ ఆహ్వానించదలచామని అధ్యక్షుడు ట్సియాంగ్ చెప్పగా అందుకుమండలి సభ్యులు యే అభ్యంతరమూ తెలుపలేదు.

పీలైతే జనవరి 26 వ తేదీన భారత రిపబ్లిక్ ఆవిర్భావానికి స్వదేశము వెళ్లదలచానని, లేదా అవసరమైతే, స్వదేశ ప్రయాణము మానుకొని, కాశ్మీరుసమస్య చర్చకు హాజరుగా ఉంటానని సర్ బెంగల్ నరసింగరావుగారు, మండలిఅధ్యక్షునికి ఈవరకే తెలియపర్చారు.

మండలి అధ్యక్షుని సూచన

కాశ్మీరుసమస్యను చర్చించడానికి భద్రతామండలి, బహుశః వచ్చేవారం సమావేశముకావచ్చునని తాను అనుకొంటున్నట్లు అధ్యక్షుడు డా॥ ట్సియాంగ్ వెల్లడించాడు. ఈ సమావేశము బుధవారంగాని గురువారంగాని జరుగవచ్చు: కాశ్మీరుసమస్య చర్చలో ప్రతిష్టంభనయేర్పడి యిప్పటికి దాదాపు మూడువారాలైనది. డిశంబర్‌లో జనరల్ మెక్నాటన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు, ఇండియా పాకిస్థాన్ ప్రతినిధివర్గాలతో మధ్యవర్తిత్వం నెరపి, ప్రతిష్టంభన పరిష్కారానికి ఒక ప్రతిపాదన సూచించాడు.

కెనడాలో కొత్త ఉద్యోగాన్ని స్వీకరించవలసి ఉండుటచే జనరల్ మెక్నాటన్, ఇక ముందుకూడా కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం కొనసాగించడం సంభవంకాకపోవచ్చు. 49 డిసంబర్ 29 ప్రతిపాదన, దానిపై ఉభయ ప్రతినిధివర్గాల అభిప్రాయాలు సవరణసూచనలు, వీటన్నింటినిచేర్చి మెక్నాటన్ భద్రతామండలికి నివేదిక సమర్పిస్తాడు

అనేక అవరోధాలున్నవని ఢిల్లీవర్గాల అభిప్రాయం

దేశాన్నెదుర్కొంటున్న ప్రధానసమస్య పరిష్కారమైన తర్వాత తీరికగా ఈ విషయం ఎత్తుకుంటుందట

న్యూఢిల్లీ, జనవరి 17: ఆంధ్రరాష్ట్రం పేరు జనవరి 26 వ తేదీలోగా షెడ్యూల్‌లో చేర్చడానికి సాధ్యం కాదనీ, కనుక జనవరి 26 న రాష్ట్రం ఏర్పడే అవకాశం మృగ్యం అనీ తెలుస్తున్నది. ఆంధ్రరాష్ట్ర సత్వరనిర్మాణానికి ప్రతిబంధకంగా ఉన్న అంశాలను మూడు తరగతులుగా విభజించవచ్చును. న్యాయశాస్త్ర సంబంధమైన కారణాలు ఒకటి; ఆచరణరీత్యా కనిపిస్తున్న చిక్కులు రెండు; ఆర్థికసమస్యలు మూడు.

నూతన రాష్ట్రం ఎంతకాలానికి నిర్మించబడుతుంది అన్నది, ఈ విషయానికి కేంద్రప్రభుత్వం తమ కార్యక్రమంలో ఇచ్చేస్థానం మీద ఆధారపడి ఉంటుంది; అనగా, ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వాటివాటి ప్రాధాన్యాలనుబట్టి ఒక వరుసగా ఏర్పరచి ఆవరసలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య వంతు ఎప్పుడువస్తే అప్పుడా విషయం ఎత్తుకోటం అవుతుంది.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కొన్ని ప్రధాన అవరోధాలు ఈ దిగువ పేర్కొనబడినవి:—

కొత్త రాష్ట్రపు బడ్జెటులో రెండుకోట్లు అయినా లోటు వచ్చేట్లు కనిపించడం; దీనికి తోడు కేంద్రం ప్రస్తుతం ఏమీ సహాయం చేయలేని స్థితిలో ఉండడం; నూతన రాష్ట్రాన్ని తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి కొనసాగించేతాహతు ఆర్థికంగా

(2-వ పేజీ చూడుడు)

"కామనువెల్తురాజ్యకూటం అహింసా ధర్మబద్ధం"

ఫిలిప్ నోయెల్ బేకర్ అభిభాషణ

ఢిల్లీ, జనవరి 18: బ్రిటిష్ ప్రభుత్వపు కామనువెల్తు వ్యవహారాల కార్యదర్శియగు ఫిలిప్ నోయెల్ బేకరుగారు నేడుదయము ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి. గాంధిమహాత్ము డుపదేశించిన అహింసా ధర్మసూత్రమునే స్వదేశ వ్యవహార సమస్యల పరిష్కారమునకును అంతర్జాతీయ వ్యవహార సమస్యల పరిష్కారమునకును వర్తింపజేయుటకే కామనువెల్తుకూడా ప్రయత్నించుచున్నది. వివిధ రాజ్యాల ఆన్యోన్య సహకారమువల్ల అనేక ఘనకార్యములను సాధింపవీలగునని మా నమ్మకము.

అందుమూలముగా మానవజాతుల పరస్పర గౌరవము అత్యధికమగును అట్టి గౌరవమే ప్రపంచమునకు అత్యవసరమును, అత్యంత ముఖ్యమునై యున్నది. ప్రపంచములో ఒకరాజ్యము ఇంకొక రాజ్యముపై అక్రమంగా దండెత్తుటగాని అంతర్జాతీయ వివాదములను యుద్ధం మూలంగా పరిష్కరించుకొనుట గాని పూర్తిగా అంతరించవలెను అట్టి సౌమ్యపద్ధతులు అంతర్జాతీయ రంగములో ఏర్పడితే, ఏ ప్రభుత్వమున్నూ తన ద్రవ్యమును విపరీతంగా ఆయుధముల నిర్మాణమునకై వినియోగింపజాలదు. ప్రపంచమునకు తిరిగి మరొకయుద్ధము సంభవించునా? లేక సుభిక్ష శాంతి పరిస్థితులు వృద్ధి పొందునా? అనే విషయమై కొలంబోలో జరిగిన కామనువెల్తు రాజ్యాల సభలో చర్చింపబడెను. ఆయా దేశాలలోని ప్రజలకు కావలసిన కనీసపు జీవితావసరములెను వారికి లభ్యముకానియెడల ప్రజలలో శాంతి అనేది యుండజాలదు. సంఘంలో అక్రమం అన్యాయం జరుగకుండా ఉంటే ప్రపంచంలో శాంతి యుండగలదు. కాని, యీ ప్రజాశాంతి గాని వివిధ దేశాల సుభిక్షంగాని, కేవలం కామనువెల్తు రాజ్యాల కూటంద్వారా సాధింపసాధ్యంకాదు. అవి అఖిలప్రపంచమునకు సంబంధించినసమస్యలై యున్నవి. శాంతి అనేది ప్రత్యేకంగా ఒకదేశానికి సంబంధించినదికాదు. అది ప్రపంచానికి అంతకూ సంబంధించిన సమస్య. ప్రపంచ సుభిక్షంకూడా అదేరీతిగా అవిభాజ్యమైనది. గత రెండు సంగ్రామములలోను బ్రిటిష్ కామనువెల్తు కూటం చాలా ప్రధానమైన పాత్ర నిర్వహించెను. ప్రజాస్వామ్య ధర్మమును కాపాడెను. శాంతిని నెలకొల్పుటకు యితర రాజ్యాల సహకారము అవసరమైయున్నది.

కామనువెల్తు రాజ్యాల కూటంలో యితర రాజ్యాలు చేరకూడదనే నిషేధం కాదు ఈ కూటంలో చేరిన ప్రతి రాజ్యము తనకు తానుగా సర్వస్వతంత్రమైన రాజ్యం—ఈ స్వతంత్ర సర్వరాజ్యములన్నీ సమాన హోదాగలవై యీ కూటంలో చేరి వ్యవహరించును.

కామనువెల్తు రాజ్యము తరచు సమావేశమై పరస్పర సంప్రతింపులద్వారానున్నూ వివిధ కామనువెల్తు రాజ్యాలలో పరస్పరముగా నియమించుకొన్న హైకమీషనర్లద్వారానున్నూ వ్యవహారములను పరిష్కరించుకొనును. జపానుతో వ్రాసికొనబడవలసిన సంధిపత్రమునుగూర్చి ఆలోచించుటకై ఒక వ్యవహారవర్గమును నిర్ణయించుటకు కామనువెల్తుకూటం నిశ్చయించినది. ఈవర్గము ఇంకొక రెండుమాసాలలో ఆస్ట్రేలియాలో సమావేశమగును. ఆర్థికంగా దుర్బలమైయున్న రాజ్యాలకు ముఖ్యంగా ఆగ్నేయాసియా ప్రాంత రాజ్యాల ఆర్థికాభివృద్ధివిషయమై చర్చింపబడెను. ప్రపంచ శాంతిరక్షణ కిది యొక నిర్మాణాత్మకమైన కృషి.

పండిట్ నెహ్రూగారు చెప్పినట్లుగా వివిధ దేశాలలోని ప్రజలకు సాంఘికముగా అన్యాయము జరుగుచున్నదనే జ్ఞానప్రబో

(2 వ పేజీ చూడుడు)

అందరికీ ఉద్యోగం: బ్రిటిష్ కార్మికపక్షవాగ్దానం

లండను, జనవరి 17: నేడు బ్రిటిషు లేబరు పార్టీవారు తమ ఎన్నికల ప్రణాళికను ప్రకటిస్తూ అందరికీ ఉద్యోగాలుండేలాగు మరొక పంచవర్ష ప్రణాళిక అమలు జరిపి, పంచదార పరిశ్రమనూ, సిమెంటు పరిశ్రమనూ, నీటిసరఫరానూ, అవసరమైతే రసాయన పరిశ్రమలో కొంత భాగమూ జాతీయంచేస్తామన్నారు.

మాంసాన్ని ప్రభుత్వమే గుత్తకు తీసుకొని పంపకం చేస్తారు. ఆహారాదులు నిలవ చేస్తారు. ఆహారోత్పత్తి ప్రోత్సహించడం కొరకు మంచి పాలాలను స్వాధీన పరచుకొంటారు. భీమావ్యాపారాన్ని జాతీయ మొనరించడానికి బదులు భీమా కంపెనీ వాటాదార్లతో బాటు పాలసీదార్లుకూడా లాభాలు పంచుకొనేటట్టు చేస్తారు.

ఆహార పదార్థాల ధరలు పెరగకుండా ఉండేలాగు ప్రభుత్వంవారు ఆహారధాన్యా

(2 వ పేజీ చూడుడు)

దేశంలో 26-వతేదీనకమ్యూనిస్టులు తలపెట్టినవిధ్వంసకచర్యలు

మండవానిపాలెంలో పోలీసుల స్వాధీనమైనపార్టీకరపత్రంవివరాలు

జంగారు, జనవరి 17: పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు జి. మాధ్యూగారు నులజారు స్పెషల్ పోలీసుల సహాయంతో యిక్కడకు 12 మైళ్ళ దూరంలోనున్న మండవానిపాలెం గ్రామంపై నేడు దాడిచేసి కొసరాజు సుబ్బారావు అనే కమ్యూనిస్టును తరిమిపట్టుకొని అరెస్టుచేశారు. ఇతడు బందరు దివితాలూకాలో పార్టీ అగ్రనైజరని తెలుస్తున్నది. అతనినుండి ద్రావక బుడ్లు, తదితర ప్రేలుడు పదార్థాలు, పార్టీ తాజా కరపత్రాలు స్వాధీనం చేసుకోబడినవని తెలుస్తున్నది.

పోలీసులస్వాధీనమైనకరపత్రంలో ఇట్లున్నది. "జనవరి 26 తేదీని కాంగ్రెసు వ్యతిరేక ఫాసిస్టు రాజ్యాంగ చట్టదినంగా పరిగణించండి. దేశమంతటా వ్యతిరేకప్రదర్శనలు జరపండి. గ్రామప్రాంతాలలో భూస్వాములుండి దౌర్జన్యంగా భూములను స్వాధీనం చేసుకోండి. కాంగ్రెసు గూండాల ఫాసిస్టు చర్యలకు తగిన ప్రతీకారం చెయ్యండి. దేవరకుగా డిపెన్యూల విడుదలకోరండి. కమ్యూనిష్టు పార్టీమీద, ప్రజా సంఘాలమీద నిషేధం రద్దుచెయ్యాలని కోరండి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులను రైతులను, మధ్యతరగతివారిని సంఘటిత పరచండి గెరిల్లా పద్ధతుల నవలంబించి పోలీసులనుండి ఆయుధాలనులాగుకొనండి. కాంగ్రెస్ గూండాలనుండి ఆయుధాలు లాగుకొనండి. ఆయుధాలను తయారుచేసి పొలములలో పంటపప్పులకు, పోలీసునివాసాలకు, నిప్పుపెట్టండి. పోలీసులకు వార్తలు తెలియజేసేవారి కాళ్లను, చేతులను ఛేదించండి. గ్రామాలలో స్పెషల్ పోలీసు శిబిరాలపై చేతిబాంబులు వెయ్యండి రహదార్లవద్ద బాంబుఉండి, సప్లయిను రాజకీయ ఖైదీలను తీసుకొనిపోతున్న పోలీసు మోటారు బండ్లపై చేతిబాంబులను ప్రయోగించండి." (స్వ వి.)

వస్తోంది. త్వరలో!
యావదాంధ్రప్రజానీకము అత్యుత్సాహముతో
స్వాగతమిస్తూన్న
మహోజ్వల తెలుగు దినపత్రిక
విజయప్రభ
స్వతంత్ర భారతశంఖారావం.
విశాలాంధ్ర విజయదుందుభి
ఎడిటర్: శ్రీ న్యాయపతి నారాయణమూర్తి.
అంతటా విరివిగా ఏజన్సీలు యిప్పుడే స్థాపించబడుచున్నవి.
ఉత్సాహము కలవారు వెంటనే వ్రాసి నిశ్చయపరచుకోవలెను.
మేనేజరు, "విజయప్రభ" 38, మౌంటు రోడ్డు, మదరాసు 6.

గంటల పంచాంగం

విరోధి సం॥ మాఘ శు॥ ప్రథమ
1950 సం॥ జనవరి 19 గురువారం
॥ ప్రథమ ప12-39 శ్ర రా 11-12వర్జ్యం
గ 8-18 ల 4 56 శు
శు॥ విదియ జనవరి 20 శుక్రవారం
॥ విదియ ప 12 28 ధని రా 11 51
వర్జ్యం లేదు

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ మాఘ శు॥ ప్రథమ
గురువారం

ఆంధ్రరాష్ట్రం తిరిగి 'బుట్టదాఖలు'

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము నిరవధికముగ వాయిదా పడినది 1950 జనవరి 26 లోపున ఆంధ్ర రాష్ట్రావతరణ అసంభవమని ప్రధానమంత్రి అసందిగ్ధముగ ప్రకటించినప్పటికిని, ఇంకను ఏదో అవకాశమున్నట్లు కొందరు ఆశించుచుండిరి కాని న్యూఢిల్లీనుండి మొన్న వెలువడిన 'అనధికార' వార్త వర్తమానస్థితిని తిరిగి సందేహములకు ఆస్కారము లేకుండ విశదపరచినది "ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము మరికొంత కాలముఆగవలసి యున్నది." అను పి టి ఐ వార్త ఢిల్లీ అధికారుల అభిప్రాయములనే ప్రతిబింబించుచున్న దనుటకు ఎట్టి సందేహము లేదు

1950 జనవరి 26 లోపున రాష్ట్ర మేర్పడకున్న, అది ఎన్నటికి సంభవమో ఎవ్వరు చెప్పజాలరు ఎన్నటికైన రాగలదా యన్న ప్రశ్నకుకూడ ఖచ్చితముగ ఎవ్వరు సమాధానమివ్వలేరు కనుక నాయక త్రయపు నివేదిక షరతులను ఆమోదించిన, ఆ ప్రకారము రాష్ట్ర నిర్మాణమునకు కేంద్రప్రభుత్వము ఎట్టి విలంబనలేక అవసరమగు చర్యలు తీసుకొనును అని యింత వరకు భారతమంత్రులు చేయుచుండిన వాగ్దానములు త్రికరణ శుద్ధిగ జరిగినవని కావని ఆంధ్రులెగాక, రాష్ట్రము వాంఛించు అన్ని భాషాప్రాంతములవారు సందేహపడుట జరుగును నాయకుల సంకల్పశుద్ధిని శంకించుట మంచిదిగాదను పూర్వాభిప్రాయమును ఇపుడు మార్చుకొనక పోయినను, ప్రజలకు ప్రభుత్వ ప్రకటనలందు విశ్వాసము కలుగుటకుగాను 1950 జనవరి 26 కు పూర్వమె ఆంధ్ర రాష్ట్రనిర్మాణ ఉత్తరువు జారీ యగుట అవసరమని మేము ఇదివరలో తెల్పిన యభిప్రాయమునె పునరుద్ఘాటన చేయుచున్నాము

రాష్ట్రము రూపొంది, ఆ రాష్ట్రమునకు ప్రత్యేక ప్రభుత్వ మేర్పడినగాని షెడ్యూలునందలి రాష్ట్రముల జాబితాలో పేర్కొనుట సాధ్యముగాదను వాదము శాస్త్రసమ్మతము గాదనియె ఇప్పటికిని మేము విశ్వసించు చున్నాము నూతన రాష్ట్రము ఒక నిర్ణయ తేదీ నుండి ఆచరణలోనికి రాగలదని గవర్నరు జనరల్ ఉత్తరువునందు పేర్కొన్న, ఆ ప్రకారము మొదటి షెడ్యూలును సవరించి రాష్ట్రముల జాబితాలో ఆంధ్రను పేర్కొనుట సాధ్యమెనని ఆంధ్ర నాయకులు కేంద్ర ప్రభుత్వమునకు నచ్చచెప్పవలసియుండెను 1950 జనవరి 26 లోపున ఆంధ్ర ప్రభుత్వ మేర్పడుట లేదగదా యను నిరుత్సాహములో ఆంధ్ర నాయకులు కర్తవ్యమును విస్మరించిరి వర్గరాజకీయముల మధ్యపడి రాష్ట్రనిర్మాణావకాశ మీ విధముగ అంతరించిపోయెను.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము నిరవధికముగ వాయిదా పడుటకుగల కారణములను పి టి ఐ న్యూఢిల్లీ విలేఖరి పేర్కొన్న కారణములు నేడు క్రొత్తగ ఉత్పన్నమైనవి కావు ఈ అయిదు అభ్యంతరములలో చెన్నపట్టణము విషయమును వదలిన మిగత నాలుగు అభ్యంతరములు అన్నియు ఆర్థిక వ్యవహారములకు సంబంధించినవే

నూతన రాష్ట్రమునకు ఏట రెండు కోట్ల రూపాయిల తరుగు ఏర్పడునని ఢిల్లీవార్తలో పేర్కొన్న విషయము ప్రకాశం పంతులుగారి ప్రత్యేక నివేదికాంశములకును విభజనసంఘ నివేదికాంశములకును కూడ భిన్నముగ నున్నది విభజన సంఘ నివేదక ప్రకారము నూతన ఆంధ్ర రాష్ట్రమునకు ఏర్పడు తరుగు ఒక కోటి రూపాయిలకు తక్కువగనే యుండును ప్రకాశం పంతులుగారి అంచనాలనుబట్టి నూతన రాష్ట్రమునకు ఎట్టి లోటు ఉండకపోవుటేగాక కొద్ది మిగులు ఏర్పడు అవకాశమున్నట్లు కన్పించెను ఈ పరిస్థితులలో నూతన రాష్ట్రమునకు రెండు కోట్ల రూపాయిలు లోటు ఉండునని కేంద్ర ప్రభుత్వము భావించుట కొన్ని సందేహములకు ద్రోహదము చేయుచున్నది. తరుగు రాష్ట్రమును ఆంధ్రులైనను వాంఛింపరు ఆకారణముగ రాష్ట్రము వాయిదా పడిన ఎవ్వరు విచారింపరు కాని ఆంధ్ర రాష్ట్రము మిగులురాష్ట్రమని, నేడు గాకున్న కొద్దికాలమున నేమిగులురాష్ట్రము కాగలదని ఆంధ్రులు అందరు భావించుటవలననే రాష్ట్రనిర్మాణము సత్వరము జరుగవలెనని కోరుచుండిరి ఆంధ్రను వేరుచేయుటవలన చెన్నరాష్ట్రము తరుగు రాష్ట్రమగును అందువలన రాష్ట్రనిర్మాణమును వాయిదా వేయుటకు కేంద్ర ప్రభుత్వము నిశ్చయించుకొన్నట్లు భావింపవలసి వచ్చుచున్నది.

ఇక తుంగభద్రాప్రాజెక్టు నిర్వహణ విషయములో ప్రకాశం పంతులుగారు తమ ప్రత్యేక నివేదికయందు ఆంధ్రుల యభిప్రాయమును విస్పష్టముగ తెలిపిరి లోగడ నిర్ణయమైన పథకము ప్రకారము ప్రాజెక్టు నిర్మాణము పూర్తియైన, అందువలన ఎక్కువగలాభం పొందువారు ఆంధ్రేతరులె రిజర్వాయరు స్థలముకూడ ఆంధ్రేతర ప్రాంతమునందుండును. ఇట్టి పరిస్థితులలో ఆంధ్ర ప్రభుత్వము ఈ ప్రాజెక్టును నిర్వహింపవలసిన అవసరములేదు కాబట్టి తుంగభద్రాప్రాజెక్టును పూర్తిచేయుటకు ఆంధ్ర ప్రభుత్వము తన వాటాను చెల్లింపవలసిన ప్రసక్తి రాకూడదు సస్యాభివృద్ధి కార్యక్రమమును అనుసరించి కేంద్ర ప్రభుత్వమె ఈ ప్రాజెక్టుల నిర్వహణకు మార్గముల నన్వేషింపవలసియుండును.

జమీందారీలకు పరిహారము చెల్లించుటకు క్రొత్తరాష్ట్రమునకు తాహతులేదను వాదము నహేతుకమె అయినను, ఉమ్మడిరాష్ట్ర స్థితికంటె ఆంధ్రరాష్ట్ర స్థితి అంత అధ్వాన్నముగాదు ఉమ్మడి రిజర్వు నిధినుండి "6½ కోట్ల రూపాయిల తాత్కాలిక పరిహారము"ను చెల్లించిన అనంతరమె పంపకము జరుగవచ్చును కేవలము తాత్కాలిక పరిహారము చెల్లింపజాలదను కారణమున రాష్ట్రనిర్మాణము నిరవధికముగ వాయిదా పడుట తప్పదు

ఇంతవరకుకూడ పాకిస్థాన్ నిర్మాతలు కేవలము భారత దేశముపై విద్వేషమును కల్పించి తమ పౌరులకు తమ దేశము నందలి యథార్థస్థితి తెలియకుండ చేసి తమ అధికారమును రక్షించుకొనుచుండిరి. భారత - పాకిస్థాన్‌లకు సమాధానము కుదిరి, అన్ని సమస్యలు పరిష్కారమైన ప్రజలు ఆర్థిక వసతులకొరకు ఆందోళన చేయుదురు పాకిస్తాన్ ప్రభుత్వము ఆ ఆందోళనను ఎదుర్కొనజాలదు

కాశ్మీరు విషయముననెగాక, కాందిశీకుల ఆస్తి, పంజాబు నదీజలములు, పాకిస్తాన్ ఆస్తి మున్నగు వివిధ సమస్యల పరిష్కారమును కరాచీ ప్రభుత్వము వాంఛింపకుండుటకు ఇదే కారణము. కాందిశీకుల ఆస్తిసమస్య పరిష్కారము వలన పాకిస్తాన్ ఆర్థికస్థితి పూర్తిగ విచ్ఛిన్నమగును కనుకనె పాకిస్తాన్ అధికారులు ఇతర 'చిల్లర'సమస్యలకు ప్రాధాన్యమిచ్చి కాందిశీక ఆస్తి అంత ప్రధానమైనది కానట్లు వాదించెను పాకిస్తాన్ ప్రభుత్వ సంకల్ప మీ విధముగనుండ సమాధానముకొరకు భారత ప్రభుత్వము ఎంత ప్రయత్నించినను ప్రయోజనము ఉండదు

నూతన ఆర్థికవిధాన తీర్మానం

వర్కింగు కమిటీ తయారుచేస్తున్నది

న్యూఢిల్లీ, జనవరి 18 రేపు ఉదయము 10 గంటలకు పర్దారు వల్లభాయిపటేల్ గృహములో డా॥ పట్టాభి అధ్యక్షతను కాంగ్రెసు వర్కింగుకమిటీ తిరిగి సమావేశమై మూడుగంటలసేపు చర్చజరిగి మరల రేపు ఉదయము 9 గం. కాబోదా వేయబడ్డది. ప్రస్తుత ఆర్థికదుస్థితిని తొలగించడానికి గాను విస్పష్టఆర్థికవిధానం నిర్ణయించే అభిప్రాయంతో చర్చలోని ఆర్థికపరిస్థితి చర్చించబడింది పిన్న పోజరైనసభ్యులు కాక పండిట్ గోవింద వల్లభపంతు, నిజలింగప్పగార్లుకూడా సమావేశములో నేడు పాల్గొన్నారు,

కాంగ్రెసువారూ, ప్రభుత్వముకూడా అనుసరించబడిన ఆర్థికవిధానం గురించి కాంగ్రెసు వర్కింగుకమిటీవారు సుదీర్ఘమైన, వెయ్యిమాటలంగల తీర్మానంరచిస్తున్నారు భాలభాయి కార్మికమంత్రి గుల్జారీలాల్‌నందా, యు పి ప్రధాని గోవిందవల్లభపంతుగార్లు ఈ రచనసాగిస్తున్నారు.

దేశాన్ని ఎదుర్కొనే తీవ్ర ఆర్థికసమస్యలను ఎట్లాఎదుర్కొనాలో, అవసరవస్తువుల ఉత్పత్తిని ఎట్లాహెచ్చించాలో నిర్ణయించడానికి ప్లానింగుకమిషనును ఏర్పరచాలని ఈ తీర్మానమునూచించవచ్చు ఈ కమిషనులో అయిదుగురుసభ్యులుంటారనీ, దీనికింద ప్రవీణుల ఉపసంఘాలుంటాయనీ భావించబడుతున్నది.

కాంగ్రెసుసంస్థ పాల్గొంచిన సేవలపానింగుకరించీ, దానివెంటఉండిన పరిస్థితులనుగురించీ తీర్మానముపరిశీలించవచ్చు అవసరవస్తువుల దిగుమతి నిలిచిపోవాలనీ, ప్రజలు త్యాగబుద్ధితో విలాసవస్తువులు లేకుండా గడుపుకోవాలనీ, ఇత్యాదిసూచనలు తీర్మానములో ఉండవచ్చు

ఈ ముఖ్యవిషయాన్ని అందరు సభ్యులూచర్చించి తమ తమ అభిప్రాయాలు తెలిపారట

నేటి సమావేశంలో సర్వోదయ ఆర్థిక ప్రణాళికపై చర్చ జరిగిందనీ, దానిపై సభ్యులందరూ తమ అభిప్రాయాలు ప్రకటించారనీ, ఉత్పత్తి హెచ్చించడానికి గాను గ్రామసీమలలో ఉన్న కసులను నియోగిస్తేనే గాని ఆర్థిక ప్రణాళికలు సాధ్యం కావనిన్నీ, అవసర వస్తువులన్నీ గృహ పరిశ్రమలద్వారా ఉత్పత్తి కావలెననిన్నీ కొందరు చెప్పారనీ తెలుస్తున్నది

నేటి సమావేశంలో ఆర్థిక విధాన తీర్మానం ఆమోదించబడిన అనంతరం వర్కింగుకమిటీవారు వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసు సంస్థను గురించిన సమస్యలు చర్చిస్తారట ఈ చర్చలు పశ్చిమబెంగాలుతో ఆరంభ మవుతుపట తాను కలకత్తాలో 4 రోజులుండి స్వయంగా తెలుసుకొన్న విషయాలను పర్దారు పటేలు వివరిస్తారట

రాగల ఏ ఐ సి సి సమావేశమో, కాంగ్రెసు మహాసభా ఎక్కడ ఎప్పుడు జరగాలనే విషయంకూడా చర్చించబడవచ్చు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తిరిగి వాయిదా

(1 వ పేజీ తరువాయి)

లేకపోవడం, జమీందారీల రద్దు క్రింద తనవంతు పరిహారం చెల్లించడానికి కూడా శక్తి లేకపోవడం, మద్రాసును ఉమ్మడి రాజధానిగా వినియోగించుకోవడం విషయమై ఆంధ్రరాష్ట్ర తమిళనాడు కాంగ్రెసు కమిటీలకు ఐకమత్యం కుదరకపోవడం, విభజన సంఘంతో భేదిస్తూ టి ప్రకాశంగారు వ్రాసిన ప్రత్యేక నివేదిక, కొత్త హైకోర్టు నిర్మాణంలో కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన నటువంటివన్నీ, వ్యవహారసంబంధమైనట్టివన్నీ చిక్కులు ఉన్నవి

మూడవ రాష్ట్ర నిర్మాణావంతరం రాజకీయంగా మరికొన్ని కొత్తచిక్కులు ఉద్భవించావచ్చును. కాని వీటిమాట ఏమైనా, కేంద్రప్రభుత్వానికి దీనికన్న ప్రధానమైన సమస్య లనేకం, సత్వరమే పరిష్కరించ తలపెనవి ఉన్నవి జనవరి 26 వ అవతరించబోతున్న నూతన రిపబ్లిక్‌ను దృఢపరచి సుస్థిరం చేయడం, ఆర్థిక సమస్యలను తీర్చి దేశాన్ని ఒకదోవన పెట్టడం ఈ సమస్యలలో ప్రధానంగా గణ్యమైనవి భాషా ప్రయుక్తంగా రాష్ట్రములను పునర్విభజించాలన్న సూత్రానికి అందరూ అంగీకరించారు, కనుక, అనవసర కాలవిలంబనం చేయడం ప్రభుత్వోద్దేశం ఎంతమాత్రం కాదు చేతిలోవున్న కొందర పనులన్నీ పూర్తి చేసుకొని తీరిక చిక్కగానే రాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంటుంది ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కె వి పి నికేదికలో పెట్టిన షరతులన్నీ పరిగాపాటింపబడినట్లేగా అంటే ఖచ్చితంగా సమాధానం ఇవ్వడం కష్టం, ఇది ఎట్లా ఉన్నా రాష్ట్రనిర్మాణానికి ఇంకా కొంత కాలం పట్టి ఉండాలన్నది నిస్సందేహం

అగ్రనాయకుల సమాలోచనలు

చెన్నపట్నం, జనవరి 18 ఆంధ్ర రాష్ట్రమునుగూర్చి నిన్నను ఢిల్లీలో కాంగ్రెసు అగ్రనాయకులు, ఆంధ్రనాయకులతో అనేక మార్లు చర్చలు జరిపి ఇప్పుడు రాష్ట్రమునకు అవకాశములేనటులే తోచినటుల ముద్రాసుకు అనధికార వార్తలే వల్ల తెలియుచున్నది అనిశ్చయస్థితి ఇంతవరకు ప్రభుత్వ కార్యక్రమములకు అంతరాయము ఉన్నదనియు ఇక యథాప్రకారంగా ప్రభుత్వరథం పాగిపోవచ్చునని యు మంత్రివర్గ సన్నిహిత వర్గములవారు అభిప్రాయ పడుచున్నారు. ఆంధ్రరాష్ట్ర చరిత్ర 1938 లో జరిగినదే పునరావృత్తమయినదనియు తిరిగి రాష్ట్రము గగనకుసుమమైనదనియు ఆంధ్ర ఉద్యోగి బృందములవారు నిస్పృహను, నిరాశను చెల్లడించుచున్నారు ప్రస్తుతానికి మద్రాసుపై సంకటస్థితి తీరిపోయినదని చెన్నపట్నం ఆంధ్రులు నిట్టూర్పు విడచుచున్నారు జనవరి 26 కు రాష్ట్రం రాని సందర్భమున ఇతరకు ఆంధ్రనాయకులు వదలుకున్న హక్కులు చేజుకున్న రాజీలు ముందుకుగూడా బంధములై పోగలవని ఆంధ్రవర్గములవారు పశ్చాత్తాప పడుచున్నారు ఆంధ్రరాష్ట్రము వాయిదా పడినదనువార్త ఆంధ్రులు ఒక విధముగ విచారభావముతోను, ఆంధ్రేతరులు భారము తీసినట్లుగను భావించుచున్నారు

భారత నాయకులు కాంగ్రెసు వర్కింగు కమిటీలో తక్షణమే రాష్ట్రము నిర్మాణము గావలెనను తీర్మానముచేసి రాష్ట్ర నిర్మాణము నిట్లు అనిశ్చయముగా వాయిదా వేయుట వారి వైఖరిని అగౌరవముగా నున్నదని ఆంధ్రప్రజ భావించుచున్నదని ఒక ఆంధ్రనాయకుడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపెను

ప్రభుత్వానికి వార్త యింకా రాలేదు

ముదరాసు, జనవరి 18 "పత్రికలలో పడిన వార్తకు మించి నేనేమి చెప్పజాలను, ఇంకా ప్రభుత్వానికి ఎట్టి జవాబు దిల్లీనుండి రాలేదు" అని ముదరాసు ప్రధాని కుమారస్వామి రాజాగారు నేడుదయం పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా ఆంధ్రరాష్ట్రం గూర్చి తెలిపిరి

ప్ర కేంద్ర ప్రభుత్వము ఏదయిన నిర్ణయం చేసినచో దానిని తెలుపవలదా? ప్రధాని నిన్న ఒకవేళ నిర్ణయించినా యింకా వార్త వచ్చుటకు స్వల్పకాలి లేకపోలేదు పైగా నిన్న మంత్రివర్గం సమావేశమయినట్లు స్పష్టంగా పత్రికలవారైనా తెలుపలేదు

ఈ విభజన కమిటీ కార్యక్రమానికి ఎంత ఖర్చయిందని ఒకరడుగ, ఉన్న ఉద్యోగులనే తమ పనితో బాటు, యీ పని కూడా చేయమన్నపుడు ఖర్చుల ప్రసక్తి యేలయని ప్రధాని బదులు చెప్పెను

"ఆంధ్ర రాష్ట్రం రాదు"

"ఆంధ్ర రాష్ట్రం రాదు అదే నేటి ప్రధానమయిన వార్త" అని మంత్రి చంద్రమౌళి గారు నేడు విలేఖరులతో ప్రసంగం ప్రారంభించిరి హడావిడి సమయంలో ఆగకూడదనుకొని రాష్ట్ర నిర్మాణం జరుపరాదని కేంద్ర ప్రభుత్వం వారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం వారు ఏకీభవించినట్లు ప్రయత్నాలు వార్తల వల్ల తెలిసినదనిరి ఇక ముదరాసు ప్రభుత్వ సాధారణ కార్యక్రమం చురుకుగా జరుగగలదనియు, ప్రతి పైలు ఆంధ్ర రాష్ట్ర నిర్ణయం కొరకు వేచియుండ నవసరం లేదనియు మంత్రి గారు తెలిపిరి రాష్ట్రం రెండు సంవత్సరముల వరకు రాకపోవచ్చునని కొత్త ఎన్నికలు నాటికి వచ్చిన రావచ్చునని

వాయిదా పడిందేగాని అసలు మూల పడలేదు

అర్థికశాఖామంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు — "ఆంధ్రరాష్ట్రం వాయిదా పడినదేగాని అసలు మూల పడలేదు రాజాజీ, నెహ్రూ, పటేల్ గారలు అసెంబ్లీలో బిల్లుద్వారా పాధ్యమునే చెబుతున్నారు జూలైలోనో ఆగస్టులోనో పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టబడవచ్చు కర్నాటకులు శేరసులు పరరాలు తెచ్చినా, ప్రధాన తీర్మానం నెగ్గిపోగుంది విభజన సంఘ కార్యకలాపాలు శాసనసభ్యులకు ప్రశ్న అడిగినపుడు అందచేయగలము"

'ఇతర ప్రధాన సమస్యలు పరిష్కారం కావాలి'

సుద్యనిషేధమంత్రి నీలం సంజీవ రెడ్డిగారు ఇటులు తెలిపిరి "ఇతర ప్రధాన సమస్యలు తీర్చి రాష్ట్ర నిర్మాణమునకు పూనుకొనుట భారతనాయకుల అభిప్రాయము జనవరి 26 కుగాని, ఏప్రిల్ 1 వ తేదీకిగాని రాష్ట్రం రాదని ఇప్పటికి స్పష్టమైపోయింది ఇక కొంతకాలంపాటు ఆంధ్రప్రజ, పత్రికలు ఈ విషయంలో కిమున్నాస్తిగా ఉండటం మంచిది కావలిస్తే మళ్లీ మార్చి ఆఖరున ఆందోళన అందుకోవచ్చు

బ్రిటిష్ కార్మికపక్ష వాగ్దానం

(1-వ పేజీ తరువాయి)

ల ఖర్చులు కొంతభాగం అచ్చు కొంటూరు మితిమీరిన ధరలను ప్రతిఘటిలుచుకొంటారు

విదేశవిధానం

లేబరుపార్టీ వారి విదేశ విధానం గురించి ప్రణాళిక ఈ విధంగా చెబుతున్నది,

"అయిదేళ్ళ లేబరు నాయకత్వం కింద బ్రిటను ప్రపంచంలో నైతికంగా తల ఎత్తి నిలిచి, ఆఫ్రికా, ఆసియాలలోని అసంఖ్యాకుల విశ్వాసాన్ని చూరగొన్నది కామన్వెల్తులో, అట్లాంటికు కూటాన్నీ, పశ్చిమ రాజ్యాలనూ బలపరచడానికి లేబరు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేసింది ప్రపంచ భద్రతకు ఇవన్నీ అవసరమే

"యూరోపులో నూతన ఆర్థిక, రాజకీయ ఐక్యత సాధించడానికి బ్రిటిషు లేబరు ప్రభుత్వం చేసినకృషి మరెవరూ చేయలేదు ఇక ముందుకూడా ఇటువంటి కృషి సాగించి సహాయ పడగలము, అయినప్పటికీ యూరపును దాటి విస్తరించి ఉన్న కామన్వెల్తుకు మనమే నడిబొడ్డన్నమాట మరువము"

కామన్వెల్తు దేశాల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించడంద్వారా కామన్వెల్తు ఐక్యతను లేబరు ప్రభుత్వం పెంపొందించిందనీ, ఇండియా పాకిస్తాను సింహళాలకు కామన్వెల్తులో ఇతరులతో సమాన ప్రతిపత్తి లభించడమూ, ఇండియా రిపబ్లికు అయికూడా కామన్వెల్తులో ఉండడమూ మొదలైన అపూర్వ సంఘటనలు, బ్రిటనులో టోరీప్రభుత్వం ఉన్నట్టయితే జరిగి ఉండవనీ లేబరు ఎన్నికల ప్రణాళిక చెబుతున్నది, వలస సామ్రాజ్య విధానం ప్రపంచ ప్రజా కోటియొక్క స్వపరిపాలనకు తగిన ఆర్థిక, సాంఘిక ప్రాతిపదిక ఏర్పరచే ధోరణిలో నడిచినట్లు వివరించబడింది

ప్రజా సౌకర్యాలు

లేబరు ప్రభుత్వమువారు బ్రిటనులో ప్రజల విద్యా, ఆరోగ్య సౌకర్యాలూ, ఇతర ప్రజా సౌకర్యాలూ పెంపొందించి, రేషనింగూ, ధరల, అద్దె, కంట్రోలు సాగించి జీవనవ్యయం పొద్దులో ఉంచగలరు

అందరికీ ఉద్యోగాలు ఉండేలాగు ఆర్థిక శక్తులను అదుపులో ఉంచడానికి తగిన చర్యలను లేబరు ప్రభుత్వంవారు ఆర్థిక విధానంద్వారా సాధ్యం చేస్తారు అమెరికాపై ఎగుమతులు హెచ్చిస్తారు

బొగ్గుపరిశ్రమ జాతీయం చేయడం వల్లనే బ్రిటిషు పరిశ్రమలు కూలిపోకుండా నిలబడగలిగినవని చిల్లర పరిశ్రమలు గుత్తదార్లనుండి విముక్తి పొందడం అత్యావశ్యకం

పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం లేబరు ప్రభుత్వం, యజమానుల కార్మికుల ప్రజల ప్రతినిధులతో కూడిన పలుసంఘాలకు—అవసరమైతే నిర్బంధంగా—సలహాలు అడుగుతుంది పెట్టుబడిదార్లు నిర్వహించే పరిశ్రమలు ప్రజోపయోగకరంగా లేకపోతే ప్రభుత్వం పోటీగా కొత్త సంస్థలు నడుపుతుంది

కన్సర్వేటివు ఎన్నికల ప్రణాళిక

కన్సర్వేటివు పార్టీవారి ఎన్నికల ప్రణాళిక సైతాం ప్రకటితమవుతుంది ఫిబ్రవరి 23 న బ్రిటనులో జరుగనున్న సాధారణ ఎన్నికలలో తన పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్ణయించడానికి కన్సర్వేటివు పార్టీ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ తన "థాంక్" మంత్రివర్గాన్ని సమావేశపరచి ఎన్నికల ప్రణాళిక గురించి సంప్రతించారు.

మొట్టమొదటగా ప్రకటితమైనది లేబరు పక్ష ప్రణాళిక లిబరల్, కమ్యూనిస్టుపక్షాల ప్రణాళికలు త్వరలో ప్రకటన కాగలవు

బ్రిటిషు ప్రధాని అట్లీ నేడు తన అనుచరులతో ఎన్నికల ఏర్పాటులను గురించి చర్చలు సాగిస్తున్నారు

నోయెల్ బేకర్ అభిభాషణ

1-వ పేజీ తరువాయి

ధంకలిగింది కనుక ప్రజాసామాన్యమునకు న్యాయము జరిగినదేగాని, లోకములో కొంత అసంతృప్తియుండదు ఆర్థిక దుర్బల రాజ్యాలకు శాస్త్ర ప్రవీణులను సప్లయిచేసి సహాయం చేయుటకు అమెరికా ప్రభుత్వం సంకల్పించి యున్నదని అమెరికా ప్రెసిడెంటను ట్రూమాను ప్రకటించెను ప్రపంచ శ్యాంతి అప్పలిచ్చుట మూలంగా సహాయం చేయుచున్నది

మలయాలో స్వపరిపాలనా ప్రభుత్వమును ప్రతిష్ఠించ వలెనని బ్రిటిష్ ప్రభుత్వము సంకల్పించి యున్నది కాని, అక్కడ జాతీయైక్యమత్యము ఏర్పడలేదు మాటికి 45 వంతు చైనావారున్నారు. మిగిలినవారు మలయా దేశస్థులున, భారతదేశీయులై యున్నారు ఈ మూడు జాతులవారు ఒక అధికారమునకు రాలేదు అచటి ప్రజలకు జాతీయ నాయకులు, కొందరు ఏర్పడి జాతిని నడిపించవలసి తప్ప స్వపరిపాలన వాంఛ కలదనుట ఒప్పుగించుటకు సాధ్యంకాదు ప్రభుత్వమును నిర్వహించెడి నాయకులు లేకపోతే ప్రభుత్వము నిర్వహింపబడదు కొంకాంగు విషయములో ఏవిధమైన మార్పు ఉండదు అయుధబల ప్రయోగంవల్ల జరిగేమార్పు లుండజాలవు

జపానుతో స్నాసికొనబడుటకై పంధిపత్రమును తయారు చేయుచున్నాము ఈ సంధిపత్రమును తయారుచేయుటలో రష్యాకూడాతోడ్పడి పనిచేయవచ్చును చైనాకూడా యీ సంధిపత్రమును తయారు చేయుటయందు శ్రద్ధా పక్షిని వహించవచ్చునని నమ్ముచున్నాను. యుద్ధం సమాప్తమై నాలుగేండ్లయిన ఇంకా జపానుతో సంధిపత్రం ప్రాపికొనబడలేదు అందుకు ప్రపంచ పరిస్థితులే కారణముగాని ప్రత్యేకించి ఎవరున్నూ కారణభూతులు కారు

కామన్వెల్తు కూటంలోని ఒకరాజ్యం ఇంకొకరాజ్యంకంటె ఆధిక్యం సంపాదించవలెనని కోరుటలేదు పరస్పర సహాయంతో సమష్టిగా వృద్ధిలోనికి రావలెనని యీ కామన్వెల్తు రాజ్యాలు ప్రయత్నించుచుండుటవల్ల కలహములు సంభవించుట లేదు రెండు కామన్వెల్తు రాజ్యాలమధ్య తగదా వచ్చినప్పుడు అట్టి తగాదాను చుట్టుటవారి జోక్యంవల్లనే పరిష్కరించుకోవలసి యున్నయెడల అట్టి వివాదమును అంతర్జాతీయ సంస్థకు నివేదించడమునను

కామన్వెల్తు రాజ్యాలతో ముందుగా సంప్రదించకుండానే పానుమూరాక్రమణ తగ్గించవలసిన కొన్ని జరూరుపరిస్థితులేర్పడినవి

అనివార్యంగా అతి వేగంగా ఒకనిర్ణయం చేయ లసివచ్చెను

ఈ విషయమై ముందుగా పిల్లడిలయితే వ్యాపారస్తులు మరుగునే అనేకధరలను తారుమారు చేసి విపరీతంగా పెంచడం తగ్గించడం చేయగలరు అందువల్ల చాలా దారుణమైన ఫలిత పర్యవసానము లుండవలవు

దక్షిణాఫ్రికా సమస్య

దక్షిణాఫ్రికా కామన్వెల్తు కూటంలోనికి చేరియున్నది దక్షిణాఫ్రికా వ్యాపార విషయములో ఇండియా గవర్నమెంటుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిగెను తాత్కాలికంగా ఫిబ్రవరి 6 తేదీన ఒక సమావేశం ఉభయప్రభుత్వాలకు జరుగుచున్నది

ఈ సమావేశం జయప్రదమగునని ఆశించుచున్నాను నేను ఇప్పుడు శాంతికేగానికి కేవలం స్నేహ సద్భావపూర్వకంగా వచ్చునటకన్న యీ వివాదగ్రస్త విషయములను గూర్చి విస్తరించి మాట్లాడుటవల్ల ఉపకారంకంటె అపకారం మిక్కుటపరచేసినవాడగుదును

రేడియో ప్రోగ్రాములు

జనవరి 20 శుక్రవారం

మద్రాసు (ఎ)

ఉ 7-30 తిరుపతి సుప్రభాతం 8 ఆంగ్లమున వార్తలు 8-15 ఉదయసంగీతం (రి) 8-30 హిందీపాఠము 8 50 మద్రాసు (బి)వలె మ 1-30 ఆంగ్లమున వార్తలు 1.40 సినిమాసంగీతం (రి) 4-30 పాశ్చాత్య సంగీతం (రి) సా 5-30 రాజలక్ష్మి నారాయణన్ పాట 6 ఆంగ్లమున వార్తలు 6-20 టి త్రిపాఠన్ పాట 7-30 గీత మంజరి (రి) 7-45 జంత్రపమ్మేళనము 8-15 టి. వరదాచార్యులు వీణ 9 ఆంగ్లమున వార్తలు 9-15 విశ్వవిద్యాలయాంకపు ఆంగ్ల ప్రసంగం 9-30 మద్రాసు (బి)వలె

మద్రాసు (బి)

ఉ 7 తెలుగువార్తలు 7-15 తంజావూరు త్యాగరాజన్ 7-45 మద్రాసు (ఎ)వలె 8-30 హిందీపాఠము 8 50 కాశ్మైట్ నిలయవిద్వాంసుడు మ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మధ్య మిక పాఠశాలా విద్యార్థులకు వేడుక వ్యాపారములు తోట పెంచుట ప్రసంగం బడిలో నాటకాల యాగంధరాయణుడు, నాటిక 1-30 మద్రాసు (ఎ) వలె 1-50 తెలుగున వార్తలు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వార్తా సమీక్ష తీరిక సమయాలలో చిత్రలేఖనము ప్రసంగము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు గొర్రెల పెంపకము [పాటశధ అద్భుతమైన మీనములు సా 5-30 మద్రాసు (ఎ) వలె 6-20 సాయంత్ర గీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం గ్రామాభివృద్ధి సస్త్ర స్వయంసమృద్ధి ప్రసంగం 7 తెలుగున వార్తలు 7-15 గాంధారశాఖము స్త్రీ పర్వమునుండి పురాణ కాలక్షేపం 8-15 మద్రాసు (ఎ) వలె 9-30 శ్రోతలు కోరిన రికార్డులు 10 జాగర్ రేడియో ఆర్కెస్ట్రా ఎలెక్ట్రికల్ రికార్డింగు 10-15 బిస్మిల్లా బృందం షెహనాయ్ ఎలెక్ట్రికల్ రికార్డింగు

విజయవాడ

ఉ 7 తెలుగువార్తలు 7-15 ఎం ఎల్ వసంతకుమారి రికార్డులు 7-30 పప్పు సోమేశ్వరరావు వీణ 8 ఆంగ్లమున వార్తలు. 8-15 వోలేటి వెంకటేశ్వరు పాట 8-30 హిందీపాఠము 8-50 గీతావళి వై. శారదాదేవి ము 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 శారీరధర్మం (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సా 5-30 శ. కనకరావు సితార్ 6 ఆంగ్లమున వార్తలు 6-20 గీతావళి వై శారదాదేవి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-30 చిత్రవాణి (రి) 7-45 కాలచక్రము. అంతర్జాతీయ సమస్యా సమీక్ష. ఎస్ వెంకటసుబ్బయ్య 8 పప్పు సోమేశ్వరరావు వీణ. 8-30 వోలేటి వెంకటేశ్వర్లు పాట 9 ఆంగ్లమున వార్తలు. 9-15 బృహన్నలా విజయం, హరికథా కాలక్షేపం పెమ్మరాజు రాజగోపాల భాగవతార్

హైదరాబాద్

ఉ॥ 7-45 అబ్దుల్ వహీద్ ఖాన్ పాట 7-50 మహబూబ్ బత్తుపార్టీ ఘజల్ 8 ఆంగ్లమున వార్తలు. 8-20 కర్నాటక సంగీతం 8-50 తెలుగున వార్తలు 9-15 పిల్లల కార్యక్రమం తెలుగున 'మంత్రాల మారయ్య' నాటిక రచన జి సూర్యం నాజాదేశాలు 'గ్రేటుబ్రిటన్' ప్రసంగం శ్రీ వేదాంతాచారి మ॥ 12-30 కవాలీ రికార్డులు. 1 భావగీతాలు రికార్డులు 1-30 ఆంగ్లమున వార్తలు 1 50 తెలుగున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) సా॥ 5 షీలాబాయ్ ఖయాల్ పట్ దీప్ 5-15 ఆగాసర్వార్ ఘజల్ గీత్ 5-25 మహబూబ్ బత్తుపార్టీ ఖంసా 5-40 షీలాబాయ్ భజన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం భజనగోష్టి రామక పద్యాలు 7 తెలుగున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) 7-15 పట్టణములో వింతలు సంభాషణ గీతాలు ఎం వెంకట్రాజు 7-40 హాస్య కవిత తెలుగున ప్రసంగం వెంకట్పాటి నరసింహశాస్త్రి, రికార్డింగు 7-50 ఆగా సర్వార్ గీత్ 8-30 మహబూబ్ బత్తుపార్టీ ఖంసా. 8 40 ఆగాసర్వార్ గీత్ 8-50 షీలాబాయ్ మరాఠీపదం 9 ఆంగ్లమున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) 9-15 షీలాబాయ్ ఖయాల్ ఖంచాపతి 9-30 మహబూబ్ బత్తు పార్టీ ఘజల్ 9-55 కర్నాటక సంగీతం

వ. గో. జిల్లాకాంగ్రెసు సహాయ కార్యదర్శి

నడింపల్లి తిరుపతిరాజుగారి రాజీనామా

ఏలూరు, జనవరి 17 పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ సహాయకార్యదర్శి నడింపల్లి తిరుపతిరాజుగారు తమ పదవికి తమ నెల 15 వ తేదీన రాజీనామా దాఖలు చేసినారని రూఢిగా తెలియుచున్నది (స్వ వి)

క్రీడారంగం

విష్ణుమోహన్ చేతిలో స్పిహావా ఓటమి

అఖిలభారత టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు

చెన్నపట్నం, జనవరి 18 ఆలిండియా హరుగోర్గు టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో నిన్న మొత్తం 14 మాచ్‌లు జరిగాయి విజేతల ఆటగాండ్లు పలువురు పాల్గొన్నారు పిటిలో ఎస్ విష్ణుమోహన్ స్పిహావాను, ఫిలిప్పీన్స్ ఆటగాడు డెరో, బెల్జియన్ ఆటగాడు వాన్ డి వాండీరం, మిస్ జెర్ట్రూడ్ మోరన్ (అమెరికా) మిస్ సిమన్సేకా (సింహళం)ను ఓడించడము ప్రేక్షకులను ఆకర్షించాయి

పురుషుల సింగిల్స్‌లో డైరో (ఫిలిప్పీన్స్) వాన్ డి వాన్ డీ (బెల్జియం)ని (6-8, 6-4) తో ఓడించాడు ఎస్ విష్ణుమోహన్ స్పిహావాను (6-0, 6-1) ఓడించాడు కె పేటెక్ (బెల్జియం) సి ఐ సుశేఖర్ (సింహళం) ను (6-1, 6-1) ఓడించాడు జి డి ఓక్లే (బ్రిటన్) ఎం కాలచంద్రరావును (4 6, 6 8, 6-8) ఓడించాడు

బలవంత్ సింగ్, కోంటావాలా, ఫిర్ పండాఖాన్, ఎస్ భుజంగరావు రానందున కార్నోనా (ఫిలిప్పీన్స్), రెమీ (ఫ్రాన్సు) ఎం ఐ కాబ్లీ, జి ఎల్ పైన్ (బ్రిటన్) వెడ్గినట్లు ప్రకటిత మయ్యెను

పురుషుల డబుల్స్‌లో పి కామర్ (బెల్జియం), బి పెర్నిక్ (చెకస్లవేకియా) ఎల్ పి ఎర్నెస్ట్, దల్వతాడో (సింహళం) లను (6 0, 5-7, 6-2) ఓడించారు పి రెమీ, అల్బెర్ట్ పెలాం (ఫ్రాన్సు), బి ఆర్ కపనీపతి, ముప్పన రామారావులను (6-4, 6-1) ఓడించారు జి డి ఓక్లే, ఎల్ పైన్, ఎస్ ఆర్ బి ధాఖాన్, ఎం ఆర్ కృష్ణప్పలను (6-1, 6-4) ఓడించారు పి ఎస్ శేషాద్రి, పి జి పాల్, ఎం బాలచంద్ర రావు, బి ప్రసాదరావులను (6-8, 6-2) ఓడించారు

టి. బి బాలగోపాల్, ఎస్ కృష్ణస్వామి రానందున ఎఫ్ అంపన్, కార్నోనా (ఫిలిప్పీన్స్) వెడ్గినట్లు ప్రకటిత మయ్యెను

మిక్స్డ్ డబుల్స్‌లో మిసెస్, పి టాడ్ (అమెరికా), పెర్నిక్ మిసెస్, లోబో, డి మాధవరావులను (6-2; 6-1) ఓడించారు మిసెస్, విజయ వర్ధన్, పి ఐ గుణశేఖర్ (సింహళం) మిసెస్ పి గ్రిఫిత్స్, బి. బి రెడ్డిలను (6-4 ,6-2)ఓడించారు మిస్ జి. మోరన్, కామర్ మిసెస్, మధురబాయగం, టి బి బాలగోపాల్‌లను (6-1, 6-1) ఓడించారు

స్త్రీల సింగిల్స్‌లో మిస్ జి. హాలాయాకింగ్ (బ్రిటన్) మిస్ ఎల్ వుడ్ బ్రిడ్జి (ఇండియా)ను (6 2, 6-1) తోను, మిసెస్. బి హిల్టన్ (బ్రిటన్) మిస్ ఎస్ రాబర్ట్స్ (సింహళం)ను (6-2, 6-2) తోను, మిస్ జి మోరన్ మిస్ పి. ఫనసేకాను, (6-4, 6-3) తోను ఓడించారు

పురుషుల సింగిల్స్‌లో డైరో ఆట బాగున్నది బలాఢ్యుడైన ప్రతి కక్షి చేసే బోగ్గు సర్వీసులను అతడు బహు నేర్పుగా ఎదుర్కొని తనకు పాయింట్లు తెచ్చుకొన్నాడు కట్ చేయడంలో మంచి నేర్పు చూపాడు

టెన్నిస్ ఆటలో తల పెరసిన ఎం బాలచంద్రరావు యువకుడయిన ప్రతి కక్షిని పెందటిపెట్టులో ఓడించడం ప్రశంసాపాత్రమైనది

విష్ణుమోహన్ అద్భుతంగా ఆడి ప్రతి కక్షిని అవలీలగా ఓడించాడు

పురుషుల డబుల్స్‌లో కామర్, పెర్నిక్ ఉద్ధృతమైన ఆట ఆడారు అయినా సింహళీయులు ఈ ఇద్దరూ కలిసి ఆడడం ఇదే ప్రథమమైనా బాగా ఆడి ఒకపెట్టు గెలుచుకొన్నారు మిక్స్డ్ డబుల్స్‌లో మిసెస్ టాడ్ మంచి చాకచక్యంతో ఆడింది

క్రికెట్ ఆటగాండ్లకు బహుమతులు

కాన్పూరు, జనవరి 17 కాన్పూర్ క్రికెట్ టీముకు, ఇండియన్ క్రికెట్ టీముకు ఇక్కడజరుగుతున్న 4 వ టెస్ట్ మాచ్‌లో సెంచరీ కొట్టిన ఫ్రాంక్ వోరెల్, ముష్తాక్ అలీలకు స్థానిక పారిశ్రామిక ప్రముఖుడు పర్ పదంపట్ సంఘానియా నేడు చెరొకబంగారు రిస్టువాచీ బహుకరించారు.

కమలా రిట్రీట్‌లో ఉభయటీముల గౌరవార్థం సింఘానియా ఏర్పాటుచేసిన విందు సందర్భములో యం పి గవర్నరు శ్రీ హెచ్ పి మోడి ఈ బహుమతులను వారిరువురికి ఇచ్చారు. అహ్వాన సంఘాధ్యక్షుడు పర్ హరగోవింద మిశ్రాకూడా ఒక బంగారు 'సపనీరు' బహూకృతమయ్యెను.

ఈ సందర్భములో గవర్నరు మోడి కాన్పూరులో స్టేడియంనిర్మాణం త్వరలో జరగాలని విజ్ఞప్తిచేశాడు అలహాబాదు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి మాలిక్ ఇక్కడి స్టేడియమునకు 'మోడి స్టేడియం' అని పేరుపెట్టాలని సూచించారు

త్రిలోకికర్ హాకీటోర్నమెంటు

మదనపల్లి, జనవరి 17 త్రిలోకికర్ హాకీ టోర్నమెంటు నేడు ప్రారంభమయ్యెను మొదటిమాచ్ బిసెంట్ థియాసాఫికల్ కాలేజి, హైస్కూలు విద్యార్థులకు జరిగాను కాలేజివిద్యార్థులు హైస్కూలు విద్యార్థులను 8 గోలులచేతి గెలిచారు ఓడిపోయినవారు 1 గోలు మాత్రము చేయగలిగారు

కర్నూలు జిల్లా విద్యార్థుల ఆటలు

నంద్యాల, జనవరి 17 కర్నూలు జిల్లా పెంట్‌లెండ్ స్పోర్ట్సు, స్థానాము మెమోరియల్ స్పోర్ట్సు, యిక్కడ గత రెండు వారములలో జరిగెను జిల్లా యందలి అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు వచ్చి పాల్గొనిరి

శనివారం సాయంత్రము కర్నూలు జిల్లా కలెక్టరు పి వి చటర్జి మొదలియార్ గారి అధ్యక్షతను మునిసిపల్ హైస్కూలు గ్రౌండులో జరిగిన సభలో ఆట పోటీలందు గెలుపొందిన వారలకు బహుమతులు యివ్వబడెను. కర్నూలు జిల్లా పోలీసు సూపరింటెండెంటు భార్య శ్రీమతి టి యస్ వెంకట రామన్ గారు బహుమతులను పంచిరి స్పోర్ట్సు కమిటీ కార్యదర్శి స్థానిక పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అగు కె జి బి సుబ్బరాయయ్య గారు కార్యదర్శి నివేదికను చదివిరి

పురపాలక సంఘాధ్యక్షుడు దేశాయి కప్పారావుగారు కమిటీ సభ్యులకును, ఆట పోటీల నడిపిన కార్యకర్తలకును అల్పాహార విందొసంగిరి ఉపసంఘాధ్యక్షుడు ఆత్మకూరు జాగర్లమూడి శెట్టి గారు పోటీలందు గెలుపొందిన వారల కందరకును బహూకరించిన పతకముల విలువలను వివరముగా నొసంగిరి జి పుల్లయ్య గారి అంత్య సందర్శనముతో సభ శోకముగా మిగిసెను

ఆటల పోటీలలో (సీనియర్స్) అందరి కంటెను ఎక్కువ పాయింటు గెల్చిన కర్నూలు మునిసిపల్ హైస్కూలు విద్యార్థి ఆర్ నాగప్పకు "గ్రిస్లు" పథకము బహూకరింపబడెను జూనియర్స్ లో యెక్కువపాయింట్లు గెల్చిన గిద్దలూరు విశేకానంద హైస్కూలువిద్యార్థి షేక్ హుసేన్‌కు ఛాంపియన్‌షిప్పు కప్పు బహూకరింపబడెను అన్ని పాఠశాలలకంటెను యెక్కువ పాయింట్లు పెచ్చిన కర్నూలు మునిసిపల్ హైస్కూలు సెంట్ లెండు షీల్డు, ప్రెసిడెంటుగారి సీనియర్ ఛాంపియన్ షిప్ కప్పు బహూకరింపబడెను జూనియర్స్‌లో కర్నూలుకోల్సు మెమోరియల్ హైస్కూలువారి స్టాడాము మెమోరియల్ షీల్డు బహూకరింపబడెను ఫుట్‌బాల్, హాకీ, బాడ్‌మింటన్, వాలీబాల్, చెదురుడు ఆటపందెములందు గెలుపొందిన వివిధ దళములకు ప్రత్యేకశోభింపు కప్పులు బహూకరింపబడెను

ఆలిండియా రేడియో వ్యాఖ్యాన ప్రసారం

ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రము వారు 19 వ తేదీనుంచి ప్రతిరోజూ ఈ టెన్నిస్ మాచ్‌ల వ్యాఖ్యానాలు వివరంగా ప్రసారం చేయడానికి ఏర్పాటు చేశారు ఈ వ్యాఖ్యానాలను 31 28 మీటర్ల మీద సాయంత్రం 4 30-5 00 మధ్యా 60 98 మీటర్ల మీద సా॥ 5 30-6 00 మధ్య వినవచ్చు వ్యాఖ్యాన కారుడు ఎస్. గోవిందస్వామినాథన్

హైద్రాబాద్ మార్కెటు ధరలు

హైద్రాబాద్, జనవరి 18 బంగారం వెండి నేటి మధ్యాహ్నం 1 గం వరకు బంగారు తులం రు 140-8-0, వెండి తులం రు 1-15 6.

సుప్పులు 1 పల్లా (240పౌ) రు 95 నుండి 100 వరకు సుప్పులు నూనె 24 పౌ రు 19-4-0

పేరుశనగ, 1 పల్లా రు 65 లు ఆముదపు గింజలు 1 పల్లా రు 49 లు ఈ ధరలన్నీ ఉస్మానియా సీఖా వారివి అని తెలుసుకోవలెను ఇండియా కరెన్సీ రు 100 లు ఉస్మానియా కరెన్సీ రు 116-10-8 లకు సమానము

మద్రాసు జమీందారీ రద్దు చట్టం

ముగ్గురు సభ్యులతో ప్రత్యేక విచారణ సంఘ నియామకం

మద్రాసు, జనవరి 18 జమీందారీ రద్దు చట్టం ప్రకార మద్రాసు ప్రభుత్వం ఈ క్రింది విచారణ సంఘాన్ని నియమించిందని తెలుస్తున్నది

1 జి కృష్ణమూర్తి గారు
రిటైర్డ్ జడ్జి అధ్యక్షులు.

2 ఆర్. భాస్కరరావు
జిల్లా మునసబు ఎలవంచిలి,

3 డి ధన్‌సింగ్.
ప్రత్యేక కార్యదర్శి విశాఖపట్నం కలెక్టరు

ఈ విచారణ సంఘ కార్య స్థానం విజయనగరమని తెలుస్తున్నది ఈ క్రింది జిల్లాలు ఈ విచారణ సంఘ పర్యవేక్షణలో ఉంటాయి విశాఖపట్టణం తూర్పు గోదావరి గోదావరులు కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, బళ్లారి, కడప, చిత్తూరు, నేలకు

ఈ జిల్లాలలో ఎస్టేట్లకు సంబంధించిన అప్పీళ్లన్నిటినీ ఈ విచారణసంఘం విచారించగలదని తెలుస్తున్నది

ఇల్లాగే మిగిలిన తమిళనాడు జిల్లాలకు కూడా ఒక విచారణసంఘం ఏర్పాటు చెయ్యబడినదనీ, దానికి మధుర ప్రధాన కార్యస్థానంగా ఉండగలదనీ తెలుస్తున్నది ఈ విచారణసంఘంలో ఈ క్రిందివారు సభ్యులు

1. అబ్దుల్ బాద్షా,
ఫ్యామిలీ జడ్జి

2 ఎ ఆర్. వెంకటరామయ్యర్,
జిల్లా మునసబ్

3 వి డి మాసిలామణి,

కొక్కొల్లు గ్రామంలో ఇద్దరి హత్య

సికంద్రాబాద్, జనవరి 17 అనంతరామయ్య అను ఒక కాంగ్రెస్ పాను భూతివరుని, పోరోక యువకుని దేవరకొండ తాలూకా కొక్కొల్లు గ్రామంలో యీ నెల 15 రాత్రి పాయుధ కమ్యూనిస్టులు హత్యచేశారని సంస్థాన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యాలయానికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

హైద్రాబాద్, జనవరి 17 హైద్రాబాద్ ప్రధాన మంత్రి ఎం కె వెల్లోడీ గారు యీ నెల 19 వ ఢిల్లీ వెళ్లుతున్నారని తెలియవచ్చింది హైద్రాబాద్ పరిపాలనకు సంబంధించిన విషయాలే కాకుండా, కేంద్రశాసనసభలో హైద్రాబాద్ ప్రాతినిధ్య విషయంకూడ వెల్లోడీ గారు ఢిల్లీ సంప్రతింపులు జరుపుతారని తెలుస్తున్నది

యుద్ధం పరిష్కారమార్గం కాదని నెహ్రూ హితవుకు పాకిస్థాన్ సమాధానం

భారతప్రభుత్వం పరిశీలిస్తున్నట్లువార్త

న్యూఢిల్లీ, జనవరి 17 ఇండియా పాకిస్థాన్లు ఏ పరిస్థితిలోనూ ఒకరిమీదమీద ఒకరు యుద్ధానికి దిగకూడదని నిశ్చయించుకున్నట్లు హామీ యిస్తూ ఒక సంయుక్తప్రకటన చేయవలెనని, భారత ప్రభుత్వం డిసెంబరు 22 న పాకిస్థాన్‌కు ఢిల్లీలోనివారి హైకమిషనర్ ద్వారా ఒక ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనకు పాకిస్థాన్ వద్దనుంచి భారతప్రభుత్వానికి నిన్న ప్రత్యుత్తరం వచ్చింది ఈప్రత్యుత్తరంలో ఉన్న వివరాలుగాని విశేషాలుగాని ఇంకా తెలియలేదు

పాకిస్థాన్ పంపిన ప్రత్యుత్తరాన్ని భారతప్రభుత్వం జరూరుగా పరిశీలిస్తున్నది

భారతప్రభుత్వం పాకిస్థాన్‌కు సూచించిన సంయుక్తప్రకటన పాఠం తూచినిశ్చంగా ఉన్నది, ఈ ము సాయి దాన పండిట్ నెహ్రూయే స్వయంగా తయారుచేశాడని తెలుస్తున్నది

ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు తమ ఉభయదేశ ప్రజలమధ్య చిరకాలంగా గతంగా వస్తున్న సంబంధములను దృఢపరచి, అన్యోన్య మైత్రి సామరస్యమును పెంపొందించగలంతులై ఈ దిగువ విధంగా ప్రకటన చేస్తున్నవి

సమస్యాపరిష్కారానికి యుద్ధం మార్గం కాదనీ, ఇండియా పాకిస్థాన్లమధ్య ఇప్పుడు గానీ ఇకముందుగానీ ఎటువంటితగవులుచిచ్చు నాయుధానికి మేముపనిపెట్టి దిగరనీ, ఇందు మూలంగా హామీ ఇస్తున్నాము వివాద పరిష్కారానికి పరస్పర సంప్రతింపులూ, మధ్యవర్తిత్వం, ఉభయులకు సమ్మతమైన తగవరచేత పరిష్కర్తృత్వం, లేదా అన్యోన్య సమ్మతమైన ఒక అంతర్జాతీయ సంఘానికి వివాదను నివేదించటం, ఇటువంటి శాంతియుతమైన విధానాలనే అవలంబించడం అవుతుంది మనం ఈ ప్రకటనను హృదయపూర్వకంగా అమలుజరిపి నట్లయితే, ఉభయ దేశాలమధ్య సత్సంబంధాలు ఏర్పడడమేగాక ప్రపంచశాంతికి దోహదం కూడా చేకూరుతుందని దృఢవిశ్వాసంతో ఉన్నాము

ఇటువంటి ప్రకటన ఒకటిచిస్తే, ప్రస్తుతం ఉభయ దేశాలమధ్య ఏర్పడియున్న వైరస్యం శాంతపరచ అయినా తొలగవచ్చునన్న అభిప్రాయంతో భారత ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేసినది.

అన్నివాదులకు ఒకేవిధమైన పరిష్కార విధానాన్ని అవలంబించడం సాధ్యంకాదు కనుక భారతప్రభుత్వం ఈ ప్రకటనలో మూడు సాలను పేర్కొని పద్ధతులను సూచించింది

కాశ్మీర్ వివాద ఎలాగూ భద్రతా మండలికి వెళ్ళింది గనుక దాన్ని చివరిదాకా అక్కడనే ఉంచి తేల్చుకోడమం మంచిదని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది

లియాకతాలీఖాన్ ఈ వేళ పాకిస్థాన్ పార్లమెంటులో మాటాడుతూ, జునాగఢ్ వివాదము కూడా తుర్పీ తిరగ తోరడానికి ప్రయత్నించాడు కాని భారత ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఆ సమస్య ఎన్నాళ్ళ కిందనో తీరిపోయింది, దాన్ని మళ్లా లేవదీయడానికి వీలులేదు

నీటి పంపకం సమస్యను సాంకేతిక నిపుణుల తీర్మానానికి వదిలివేయవచ్చును కాందిశీకుల ఆస్తి సమస్య ఉన్నది అంటే, దానికి ఉభయ ప్రభుత్వాలూ కలిసి ఏదో ఒక పరిష్కార విధానం ఆలోచించుకోవడం ఏమంత దుస్సాధ్యంకాదు పాకిస్థాన్ స్టేట్ బాంకు శాఖలూ కొన్ని ఆస్తులూ, లావాదేవీల ఒడంబడిక కింద పాకిస్థాన్‌కు చెల్లించవలసిన మొత్తాలను భారత ప్రభుత్వం విడుదల చేయకుండా పట్టుకొని కూర్చొన్నదని లియాకతాలీఖాన్ ఆరోపణ చేశాడు; ఈ ఆరోపణలో లేశమైనా సత్యంలేదని విషయజ్ఞులు చెబుతున్నారు

పాకిస్థాన్ పార్లమెంటులో లియాకతాలి ప్రకటన

కరాచీ, జనవరి 17 ఇండియాకూ పాకిస్థాన్‌కూ మధ్యనున్న తగవులన్నీ న్యాయంగా పాధ్యమైనంత త్వరలో పరిష్కారమై పోవాలనీ పాకిస్థాన్ వ్యగ్రపడుతూ ఉన్నదనీ, ఉభయదేశాలమధ్య స్థిరమైన శాంతిసాధనకు ఇదేమార్గం అనీ పాకిస్థాన్ నమ్ముతున్నదనీ, ప్రధానమంత్రి లియాకతాలీఖాన్ ఈ వేళ పాకిస్థాన్ పార్లమెంటులో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించెను.

"శాంతికి దోహదం చేయాలనిఉంటే, తగవులు తీర్చుకోవడమే దానికి సరియైన మార్గంఅని, నేను భారతప్రభుత్వానికి తెలియజేశాను ప్రతిఒక్క సమస్య తీసుకొని దానిని పరిష్కరించడానికి అవలంబించవలసిన విధానం ఏమిటో ఖచ్చితంగా నిర్దేశించాను" యుద్ధాన్ని కర్షిస్తూ ఇండియాపాకిస్థాన్లు సంయుక్తప్రకటన చేయాలని భారతప్రభుత్వం చేసిన ప్రతిపాదన గూర్చి లియాకతాలీఖాన్ పైవిధంగా ప్రస్తావించెను

"భారతప్రభుత్వం కోరినవిధంగా మాత్రప్రాయమైన ప్రకటనలు చేయడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉండదు ఆయా వివాదాలను పరిష్కరించుకోడానికి ఫలానామార్గాలు అవలంబిస్తామని ఖరారు చేసుకుంటే ఇంతకన్న లాభంగా తుంటుందని నేను సూచించాను తగవాలు చివరికి పరిష్కారమైనా కాకపోయినా, కనీసం పరిష్కార పద్ధతులైనా తేలుకొనియుంటే కొంత మేలు కలుగుతుంది"

ఇండియా పాకిస్థాన్లకు గల వైరస్యం జవాబిక్కి కృతిమంచుతోంది కాబట్టి తగవాలన్నీ సూటిగా పరిష్కరించగా అంతర్జాతీయ న్యాయస్థానానికిగాని నివేదించరాదా అని నూరుల్ అహ్మద్ ప్రశ్నించగా ఇండియా పాకిస్థాన్లమధ్య పొరుపులు రావడం ఉభయులకు విశాశకరంఅనికాను లోగడ అనేకసార్లు యాలు చెప్పి ఉన్నానని, అయితే ఇప్పుడు పునరావృత్తం చేస్తున్నానని పాకిస్థాన్ ప్రధాని సమాధానం ఇచ్చెను

లియాకతాలీఖాన్ భారతప్రభుత్వ ప్రతిపాదన విషయమై ఉభయదేశాలకు నడిచిన రాయబారాలనుగురించి ఈ విధంగా చెప్పెను పరంపరు మాసాంతాన, భారత ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్కు కలుసుకొని, యుద్ధమార్గాన్ని ఏ పరిస్థితిలోను అవలంబించని చెబుతూ సంయుక్త ప్రకటన ఒకటి చేయాలని సూచించాడు శాంతిసలహా, పంజాబు నీటి పంపకం సమస్యలు అన్యోన్య రాయబారాలద్వారాగాని, దానిలో తేలకపోతే మధ్యవర్తిత్వం ద్వారాగాని పరిష్కరించుకోవచ్చునని, కాశ్మీర్ సమస్య మాత్రం భద్రతామండలికి వెళ్లింది గనుక దానిని చివరిదాకా అక్కడనే ఉంచి తేల్చుకోడం మంచిదనీ, అనుచు మన హైకమిషనర్‌కు మాజువాణిగా వివరించాడు

తర్వాత, పాకిస్థాన్ ప్రభుత్వం పనుపున మన హైకమిషనరు భారతప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ను డిసెంబరు 8 న కలుసుకొని, సమస్యల్ని శాంతియుతంగా పరిష్కారం కావాలన్నదే పాకిస్థాన్ ప్రభుత్వం కోరికకూడానీ, పాకిస్థాన్ ప్రభుత్వం ఆయా సమస్యలకు కొన్ని నిర్దిష్టమైన పరిష్కారమార్గాలను సూచించగోరుతున్నదనీచెప్పి, ఈ క్రింది ప్రతిపాదనచేశాడు

ఇండియా పాకిస్థాన్లమధ్య పొడచూపిన ప్రధానమైన తగాదాలిని —1 జమ్మూ కాశ్మీరు 2 జునాగఢ్, పరిసర సంస్థానాలు 3 నీటిపంపకం. 4 కాందిశీకుల ఆస్తి 5 ఇండియాలోఉన్న పాకిస్థాన్ ఆస్తులు

జమ్మూ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం తరపున హైకమిషనరు సూచించింది ఏమంటే, ఈ తగాదా విషయమై సమితిచేసిన తీర్మానాలను అమలు జరుపుతామని పునరుద్ఘాటించి 1950 వసంతఋతువులోగా జనవాక్య విస్తారణ జరపడానికి గట్టి ప్రయత్నాలు చేయాలి, ఈ తీర్మానాలను అమలుజరపడంలో అభిప్రాయ భేదాలు వచ్చే యెడల వాటిని మధ్యవర్తి పరిష్కారానికి (ఆర్బిట్రేషన్) వదిలివేస్తామని ముందుగానే ఒప్పందపడాలి జునాగఢ్ సంస్థానం పరిసర సంస్థానాల విషయంలో సమితి కమీషన్ సహాయం తీసుకొని మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించుకోవచ్చును మధ్యవర్తిత్వం ద్వారా తేలకపోతే, పరిష్కర్తృత్వం ద్వారా తేల్చుకోవాలి

పంజాబు నీటి పంపకం సమస్యను అంతర్జాతీయ న్యాయస్థాన విచారణకు అప్పగించడానికి ఒప్పుకోవాలి కాందిశీకుల ఆస్తిసమస్య, పంజాబు నీటిపంపకం సమస్యమీద ఆధారపడి ఉన్నది, దానిని పరస్పర సంప్రతింపుల ద్వారాగాని మధ్యవర్తిత్వంద్వారాగాని రెంటివల్ల తేలకపోతే, పరిష్కర్తృత్వం ద్వారాగాని తీర్చుకోవచ్చును ఇండియాలోని పాకిస్థాన్ ఆస్తుల గురించిన వివాదను పరస్పర సంప్రతింపులద్వారా తీర్చుకోడానికి ప్రయత్నించి, ఆ ప్రయత్నం విఫలమైతే పరిష్కర్తృత్వానికి అప్పగించాలి

ఈ పరిష్కార విధానాలను భారతప్రభుత్వం అంగీకరించే యెడల తతిమ్మ వివరాలను త్వరలో తేల్చుకొని వీటన్నిటినీ చేర్చి ఒకసంయుక్త ప్రకటన చేయవచ్చును, ఈసంయుక్త ప్రకటనలో, ఇండియా పాకిస్థాన్లు ఎప్పుడు యుద్ధానికి దిగమని చెప్పి, ఆవివరాలనుకూడా పొందుపరచాలి.

భారత ప్రభుత్వం దీనికి ఇచ్చిన సమాధానం ఏమంటే, రాయబారాలు, మధ్యవర్తిత్వం, పరిష్కర్తృత్వం అంతర్జాతీయ సంస్థలు ఈ మొదలైన శాంతియుత విధానాలద్వారా యథోచితంగా సమస్యలను పరిష్కరించుకోడానికి నిశ్చయించామని యుద్ధానికి ఎప్పుడూ దిగమని చెబుతూ సంయుక్త ప్రకటన చేయాలి అని

పాకిస్థాన్ ప్రభుత్వం అందుమీదట ఇండియాకు జవాబు వ్రాస్తూ, భారత ప్రభుత్వం తన వైఖరిని పునస్సమీక్షించుకొని నిర్దిష్టమైన పరిష్కార విధానాలకు ముందుగా కట్టుబడియుండవలసిగల మేలును గ్రహించగలదనిఆశిస్తున్నామని వ్రాశాము, ఈ ఉత్తరానికి ఇండియాదగ్గరనుంచి సమాధానం ఇంకా రాలేదు"

మదరాసు వరలు

మదరాసు, జనవరి 18

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు వరసు 1-8 ఎవ్వర్డు బొమ్మ సేల్బుటాప్పుతో పసిడి తు 75-8-0 పెట్టా బంగారు తులం 115-0-0 మూడుబంగారు 114-0-0 సీమవెండి తులం 100 కి (రెడి) 178-0-0 వెండి తులం 1-8 1-13-6

కాంగ్రెస్ ఎగ్జిబిషన్

తేనాంపేట—మదరాసు

19 1 50 గురువారము ఆకర్షణలు.

తియేటరువద్ద: సా॥ 6 0 గంటలకు న్యూ అర్టు తియేటర్సువారిచే హిందీ నాటకము దేవదాస్

సినిమా హాలువద్ద: సా॥ 6 15 గం॥ ఇతు బి ఎస్ సరోజ పి ఏ పెరియనాయకి. టి ఆర్ రామచంద్రన్ ఎం. ఆర్ ఎస్ మణి జేవి పద్మ ఆదికళలు నటించిన తమిళ చిత్రము గీతాంజలి

ఆఫీసు రోజులలో ఎగ్జిబిషన్ వేళలు: మ॥ 2 గంటలనుండి రా॥ 9 గంటలవరకు

మద్రాసు హోంట్ రోడ్డులోని గ్రీన్ రేడియో కంపెనివారిచే లౌడ్ స్పీకర్ ఏర్పాట్లు చేయబడినవి

సాధ్యమైనంతత్వరలో హైద్రాబాద్‌ను భాషాప్రాంతాలుగా విభజించి యూనియన్ రాష్ట్రాల్లో కలిపివేయాలి

—సంస్థానాంధ్రకాంగ్రెస్ కార్యవర్గాభిప్రాయం

సికింద్రాబాద్, జనవరి 17 : సాధ్యమైనంతత్వరలో పరిస్థితుల అనుకూలాన్నిబట్టి హైద్రాబాద్ సంస్థానాన్ని మూడు భాషాభాగాలుగా విడగొట్టి, వాట

No 6



ఘనసారిచెండెగి

ఎరుపు తెలుపు పసిమి చురుకుగల స్త్రీల కుసుమవ్యాధులను అణచివేసి పీసా రు 2 4/ అనుపానమునకు చుదిని అత్తరు పీసా రు 1/ పోస్టేజి ప్రత్యేకం ఏ కే ఏ అండ్ కంపెనీ ఆయుర్వేదసమాజం పెరిదేపి నెల్లూరుజిల్లా క్రాంతి: 7 సీమ మెదలపిరి మద్రాసు

ఒక శాస్త్రీయమైన
ఔషధ రాజము
అన్ని విధముల నరముల
బలహీనతకు, మెదడు
బలహీనతకు
అదియే పెరమసాన్
60 టాబ్లెట్లు పీసా 1 రు 5-4 0 మాత్రమే
ప్రసిద్ధిచెందిన అన్ని మందుల షాపులలోను స్టోర్సులోను దొరకును
మీరు డైరక్టుగా యీక్రింది ఎడ్రసుకు వ్రాయవచ్చు
అమెరికన్ ప్రొడక్ట్స్ కో
లిమిటెడ్
43 పోస్టు చిరి బొంబాయి

కుష్ఠు * బొల్లి
ఏగైరా నేమోమచ్చలు, సెగ, సవాయివ్యాధులు, గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం ఆ బి రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో, (రిజిస్టర్డ్) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

సిగార్ లైటర్ రు 3/8-
పొగత్రాగేవారి కందరికీ ముఖ్యావశ్యకమైనది
వికల్కేసు అందమైనది చాలకాలము మనును
ఇ-పుంటే విప్పవెట్టి అవసరం లేదు ఖరీదు నెం 7 రు 3/ నెం 9 రు 3/12 స్పెషల్ రు 5/ శ్రేష్ఠమైనవి రు 7/ డాజ్ 1 డజన్ రు 1/ పోస్టేజి 14 అ
FRENCH COMMERCIAL STORES (AM)
Post Box No. 12216 CALCUTTA 5

పాకిస్తాను నావలకు ఇండియా కోస్తా వ్యాపార లైసెన్సులు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

ఢిల్లీ, జనవరి 18 ఇండియా కోస్తా ప్రాంతములందు ఒక రేవునుంచి ఇంకొక రేవుకు రవాణాలు చేసెడి పాకిస్తాను నావలు ప్రస్తుతం ఇండియా గవర్నమెంటువద్ద నుండి లైసెన్సు పొందవలసిన అగత్యం లేదు కాని ఇకముందు పాకిస్తాను నావలు అట్టి కోస్తా వ్యాపారమునకు లైసెన్సు పొందవలెనని నిబంధించుటకు ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నది ఇండియా యూనియన్నూ, పాకిస్తాన్నూ కలిసియున్న విధంగానే ప్రస్తుతం ఈ లైసెన్సు పద్ధతి అమలులో నున్నది

భారతదేశానికి ఒక విదేశానికి మధ్య తిరుగుటకై ఏ నావకున్న అనగా భారతీయ నౌకకుగాని, విదేశీయ నౌకకుగాని ఇండియా గవర్నమెంటువద్దనుంచి లైసెన్సు ప్రస్తుతము పొందవలసరము లేదు కాని, ఇండియా కోస్తాలోనే చేరినటువంటి ఒక రేవుకు ఇంకొక రేవుకు మధ్య ఏ నావయైనను తిరుగదలించినట్లయితే, అట్టి నావకు ఇండియా గవర్నమెంటువద్ద నుండి లైసెన్సు పొందవలెన కలకత్తాకు మద్రాసుకు మధ్యగాని, మద్రాసుకు బొంబాయికి మధ్యగాని తిరుగదలించే నావలకు లైసెన్సు కావాలి. విదేశీ నావలకు కూడా యిట్టి కోస్తా సర్వీసు కు లైసెన్సు కావాలి భారతదేశం పాకిస్తాను కలిసి ఒకటిగా ఉన్నప్పుడు అటి రేవులకు ఇటి రేవులకు మధ్య ఒక్కటే లైసెన్సు నావలకు ఉంటే చాలునన్నారు పాకిస్తాను లైసెన్సుగాని, ఇండియా లైసెన్సుగాని ఉంటే చాలును పాకిస్తాను ప్రభుత్వం అనేక విషయాలలో విభజన చేసికొంది కాని, ఈ విషయంలో చేయలేదు ఈ పద్ధతిని విభజించడం పాకిస్తానుకు లాభకరంకాదు అందువల్ల లైసెన్సులో విభాగం చేయకోలేదు ఇండియా నుంచి పాకిస్తాను రేవులకు పరకులను తీసికొని వెళ్ళిన ఇండియా నావలు తిరిగి వచ్చేటప్పుడు పాకిస్తాను రేవులు నుండి సరకులను ఎక్కించుకొని రావడం లేదు, కారణం ఏమనగా పాకిస్తాను ప్రభుత్వం తమ సరకులను ఇండియా నావల మీద ఎక్కించక ఇండియా నావలను బహిష్కరించుచున్నదని వార్తలు వచ్చుచున్నవి కాని పాకిస్తాను నావలు ఇండియా కోస్తా రేవులమధ్య తిరుగుచూ చాలా రవాణాలు జరుపుచు లాభములు పొందుచున్నవి పాకిస్తాను నావలు ఇండియా కోస్తా ప్రాంతములో తిరుగుటకు లైసెన్సులను యిదివరకు పొందినయెడల అట్టి లైసెన్సులను తుదిముట్టించ వలెనని ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నది ఇండియా కోస్తా రేవుల శుద్ధ తిరిగిడి రవాణాలన్నియు భారతీయ నౌకల ద్వారానే జరుగవలెనని ఒక నిబంధన కలదు ఈ విషయంలో త్వరలోనే ఒక నిర్ణయం జరుగును

పంచదార దిగుమతి సమస్య

న్యూఢిల్లీ, జనవరి 16 ఈ సంవత్సరం విదేశాలనుండి పంచదార దిగుమతిచేయుటకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని వార్తవచ్చిందికాని, యిందుకు సంబంధించిన సమాచారమేమీ తెలియడం లేదు దేశంలో పంచదార పరిస్థితి మరీ క్షీణిస్తేను, ఆహారధాన్యాల దిగుమతుల విషయం విదేశమారకపు ద్రవ్యం ఆదాచేసుకోవడానికి ఆహారమంత్రిశాఖవారు సమ్మతిస్తేనూ పంచదార దిగుమతి విషయం చర్చకు రావచ్చు పంచదార దిగుమతి విషయమై ఆహారశాఖామంత్రి శాఖవారు ప్రభుత్వానికి వచ్చు చెబితే, పంచదార దిగుమతులకు విదేశమారకపు ద్రవ్యమును ఖర్చుపెట్టుటకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవచ్చు

సర్ మహారాజ్ సింగ్ దంపతుల ఆగమనం

బొంబాయి గవర్నరు సర్ మహారాజ్ సింగ్ దంపతులు జనవరి 18 సాయంత్రం మద్రాసు వచ్చి 20 వరకు మద్రాసులో ఉండి 21 వ తేదీ బొంబాయి వెళ్లిపోయెదరు పట్నంలో కార్పొరేషను కార్యక్రమాలు సరములను ఆశోక విహారమున దర్శించెదరు

రిపబ్లికు ప్రారంభోత్సవం: ఆగాఖానుకు ఆహ్వానం

ఆగ్రా, జనవరి 15 ఆగాఖానుగారు తమ శిష్యబృందమును సందర్శించుటకై జనవరి 30 తేదీని ఆగ్రాకు వెళుదు తత్పూర్వము జనవరి 28 తేదీని ఢిల్లీలో జరుగు నూతన రాజ్యాంగ ప్రారంభోత్సవమునకు ఆగాఖానుగారు విచ్చేసెదరని వారిని ఇండియా గవర్నమెంటు ఆహ్వానించెననియు తెలియుచున్నది

సంయుక్తరాష్ట్ర కాంగ్రెస్‌సభ్యులపై శిక్షణాచర్యకు ఆలోచన

లక్నో, జనవరి 16 సంయుక్తరాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పార్టీవారి సమావేశం యీనాడు జరిగింది ఈ సమావేశంలో త్రియుతులు కమ్యంతిరాయ్, రాహుబీర్ కాహై, త్రిలోకసింగ్, రాధేశ్యామ్‌శర్మ అనే నలుగురు పార్టీ సభ్యులమీదా క్రమశిక్షణ చర్య తీసుకొనే విషయమై రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకూ అయిదు గంటల పాటు చాలా తీవ్రంగా చర్చించారు

వీరు నలుగురూ కాంగ్రెస్ పార్టీలోని మైనారిటీ వర్గానికి చెందినవారు త్రిలోక్ సింగ్‌గారు వీరి నాయకుడు ఈ మైనారిటీవర్గంవారు మొన్న 8 వ తేదీన జరిగిన సమావేశంనుంచి అనుమతి నూచకంగా బహుటికివెళ్ళిపోయారు వీరు 30 మంది చేసిన వార్తలుచేసి కాంగ్రెస్ అధ్యక్షులకు ఒక అభియోగపత్రాన్ని ఇటీవల దాఖలు చేశారు

ఈ సమావేశారంభంలో ఆ అభియోగాలను ఖండించుతూ పండిట్ గోవింద వల్లభపంత్‌గారు ప్రసంగించారు

కమ్యంతిరాయ్‌గారూ, హుబీర్ సింగ్‌గారూ తమ అభియోగాలను ఉపసంహరించుకొని, ఏ విధమైన పరతులూ లేకుండా క్షమార్పణ కోరారు వీరిద్దరినీ క్షమించటానికి కార్యవర్గము తీర్మానించింది త్రిలోక్‌సింగ్‌గారి విషయం, ఆయన ప్రవర్తన, పార్టీ నుంచి తొలగించివేయటానికి తగినట్టుగా వున్నదని కార్యవర్గం నిర్ణయించింది కాని వచ్చే సమావేశానికి, కాదు స్వయముగా హాజరయి సంజాయిషీ చెప్పుకొనే సావకాశ మిచ్చారు రాధేశ్యామ్‌గారివిషయములో పార్టీనుంచి యెందుకు తొలగించరాదో సంజాయిషీ యివ్వవలసిందిగా కోరటానికి తీర్మానించారు

అల్పసంఖ్యాకవర్గంవారు రాష్ట్రపతికి దాఖలుచేసిన అభియోగపత్రంలో అధికారంలోవున్నవర్గం తమవర్గాన్ని బలపరుచుకోవటంకోసం, క్రమ అక్రమదాధాలంటూ చూడకుండా సర్వవిధాలా ప్రయత్నించుచున్నారనీ ప్రభుత్వ యంత్రాంగాన్నీ, కాంగ్రెస్ యంత్రాంగాన్ని తమ వర్గాభివృద్ధికోసం యిష్టంవచ్చినట్టు వినియోగించుకుంటున్నారనీ తెలియజేశారు

జనపనార రవాణా

పటేలు సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 16 ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేలు కలకత్తాలో భారతీయ జనపనార మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులను కలుసుకొని వారితో జనపనార సప్లయి విషయమై చర్చలు జరిపి అస్సాంలోను ఉత్తర బీహారులోను నిలవ ఉన్న జనపనారను కలకత్తాకు త్వరత్వరగా రవాణా చేసినట్లయితే, మిల్లులు యిబ్బందిని చాలవరకు తీరిపోతుందని యీ సంప్రతింపుల ఫలితంగా తేలింది అస్సాం పట్నము బెంగాలు రైల్వేమీద భారత ప్రభుత్వ రైల్వేశాఖవారు అప్పుడే యిందుకు తగిన ఏర్పాట్లు చేసిరి పాకిస్తాన్‌లో అటకాయించబడిన జనపనార అనుకున్నంత శీఘ్రంగా విడుదలకావడంలేదు దీనికి పాకిస్తాన్ సుంకముల శాఖవారు బాధ్యులుకారనీ, చివరిమజిలీ అయిన దర్మానవద్ద జిల్లా అధికారులూ రహస్య వ్యాపారసీర పరిశోధకశాఖవారూ ఏదో మీన పెట్టి అటకాయిస్తున్నారనీ తెలియవచ్చింది

డాక్టర్ సుబ్బరాయన్

సింగపూర్, జనవరి 17 ఇండోనీషియాలోని భారత రాయబారి డాక్టర్ పి సుబ్బరాయన్ సింగపూర్ మీదుగా ఇండియాకు వస్తున్నారు. రిపబ్లిక్ అవతరణ ఉత్సవాల నాటికి తాను ఢిల్లీలో వుంటానని, అవతరం మద్రాసు వచ్చి ఫిబ్రవరి నెలాఖరకు తిరిగి ఇండోనీషియా చేరతానని తెలియజేశారు

ఢిల్లీ నుండి కొన్ని ప్రభుత్వ కార్యాలయాల మార్పు

న్యూఢిల్లీ, జనవరి 16 ఢిల్లీనుంచి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను మార్చి మరో చోటుకు పంపించి వేయటానికి యేర్పాటు చేయబడిన ప్రణాళికను మంత్రివర్గం ఆమోదించింది మొత్తం 4,500 సిబ్బంది గల 20 కార్యాలయాలు మార్చి 31వ తేదీకి ఢిల్లీనుంచి తరలించబడతవి

రిపబ్లిక్ పార్లమెంటుకు ఒరిస్సా కొత్త సభ్యులు

కటక్, జనవరి 16 ఇండియా పార్లమెంటులో ఒరిస్సా ప్రతినిధులుగా వ్యవహరించటానికి గాను, ఒరిస్సా శాసన సభ యీ దినమ ఐదుగుర్ని ఎన్నుకున్నది

శ్రీయుతులు విజయకుమార్ పాణి, మోతీలాల్ పండిట్, మహమ్మద్ హసీమ్ జగన్నాథ్ దాస్, జగన్నాథ్ మిశ్రాగార్లు వీరు అయిదుగురూ కాంగ్రెస్ పార్టీ సభ్యులే.

భారతదేశానికి రూ 60 కోట్ల విదేశీ ప్రత్తి కావాలి

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ జనవరి 16 భారత దేశంలోని బట్టల మిల్లులకు కావలసినంత ప్రత్తి దేశంలో సప్లయి అగుటలేదు ఇదివరలో పాకిస్తానునుండి ఎక్కువగా దిగుమతి అవుతుండేది పాకిస్తానునుండి ప్రత్తి రాకపోవుటవల్ల బట్టల మిలులకు ప్రత్తిసప్లయి తక్కువైంది అందువల్ల యీ లోటుకును నిజాపరించుటకై ఇండియా గవర్నమెంటువారు అమెరికానుండి ప్రత్తిని తెప్పించుటకు నిశ్చయించిరి

10 లక్షల బేళ్ళ ప్రత్తిదిగుమతి చేయుటకు ఏర్పాటు చేసిరి

ఇందుకొరకై రూ 60 కోట్లు విదేశీ ద్రవ్య రూపంలోనికి మార్చకంచేసి పెట్టించాలి అట్టిద్రవ్యమారకమునకుకూడా ద్రవ్యరూపకం బడ్జెటులో ఏర్పాటుచేసిరి

యీ సంవత్సరం జూనునెలవాటికి దేశావసర పరిస్థితి ఎట్లుండునో గవర్నమెంటు పరిశీలించి జూలైనెలదలి డిసెంబరువరకు ఇంకా దిగుమతులు అవసరమైతే అందుకు తగిన ఏర్పాట్లు చేయదలంచిరి కాని యీ విధంగా 1951 సం॥లో కూడా విపరీత ధనవ్యయంచేసి ప్రత్తిని విదేశాలనుండి దిగుమతిచేయుట సాధ్యంకాదు

ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివేయుటవల్ల విదేశీ ద్రవ్యం నిల్వ చేస్తే అనిల్వ ద్రవ్యం యీ ప్రత్తిదిగుమతులకై వినియోగమగును కనుక యిరుగత్యంతరం ఏమనగా, దేశంలోనే కావలసినంత ప్రత్తిని కావలసిన రకములలో పండించవలసియున్నది. రైతులు ప్రత్తిపంటను పండించుటకుగాను ఆ పంట రైతులకు లాభకరంగా ప్రోత్సాహకరంగావుండాలి ప్రత్తిధర తగినంత ప్రమాణంలోవుండాలి గవర్నమెంటువారు విదేశప్రత్తికై ఎంతహెచ్చుధరయైనను వెచ్చించుటకు అంగీకరించుచున్నారుగాని, దేశంలో పండింపబడేప్రత్తికి రైతులకు ప్రోత్సాహకరంగా హెచ్చు రేటును నిర్ణయించుటకు సమ్మతించుటలేదు పాకిస్థాన్ వద్ద నుండి దిగుమతి కావలసియున్న ప్రత్తియును, జనపనారయును మనదేశంలోనే పండించాలి ప్రత్తిని, జనపనారను ఎరివిగ పైను చేయుటకు తగిన పీతోష్ణ స్థితి ఉంటే చాలు. రైతు తప్పకుండా పండిస్తాడు. హెచ్చు నెలకు విదేశ ప్రత్తిని తెప్పించి బట్టల మిల్లులకు సప్లయి చేస్తే మిల్లులలో తయారగు బట్టలు కూడా హెచ్చు నెలకు అమ్మవలసి వచ్చును ఈ మిల్లుబట్టల బయటి దేశాలకు చౌకగా ఎగుమతిచేయబడుటకు అవకాశములేదు మన దేశపు బట్టల పరిశ్రమను ఉద్ధరించవలెనంటే, కంట్రోలు పోవాలి కాని, కంట్రోలు తీసివేస్తే పరిశ్రమ కూలిపడునన్న భయ ఢిల్లీ ప్రభుత్వానికి లేదు ప్రత్తిధర కంట్రోలును తీసివేయడమో, లేదా రైతుకు లాభదాయకముగా ప్రత్తిధరను నిర్ణయించడమో ఇండియా గవర్నమెంటు వచ్చేమాసంలో నిర్ధారణ చేయగలదు

ఇండోనీషియా చక్కెర

ఇండోనీషియాకు ఇండియా నుంచి కొన్ని సరకులను పరటాగా సప్లయిచేసే మరుతుమీద ఇండోనీషియానుంచి కొంత చక్కెరను ఇండియాకు తెప్పించు విషయమై ఇండియా గవర్నమెంటు రాయబారాలు జరుపుచున్నది

జనవరి 24 న ఢిల్లీకి డా॥ సోకర్నో రాక

న్యూఢిల్లీ, జనవరి 16 ఇండోనీషియా రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ సోకర్నో, జనవరి 24 వ తేదీన ఢిల్లీవస్తున్నాడు తిరుగుప్రయాణంలో 28వ తేదీ సాయంకాలం బయలుదేరి ఆరోజు రాత్రి కలకత్తాచేరతాడు అనుకున్నాడు ఉదయం ఢిల్లీకి బయలుదేరుతాడు

ఢిల్లీలో 10 రోజులపాటు, భారత ప్రభుత్వ అతిథిగా ఉంటాడు అటుపిమ్మట పాకిస్థాన్ వెడతాడు స్వదేశానికి తిరిగి వెళ్లేటప్పుడు రంగూన్‌వెళ్ళి అక్కడ కొద్ది రోజులు బర్మా ప్రభుత్వ అతిథిగా ఉంటాడు

నేపాల్‌కు బ్రిటిష్ హైకమీషనర్ రాక

కాట్మాండూ, జనవరి 16 భారత దేశములో బ్రిటిష్ హైకమీషనర్‌గా ఉంటున్న సర్ ఆర్చిబాల్డ్ నై గత సంగళవారం యిక్కడికి వచ్చాడు బుధవారం నాడు నేపాల్ మహారాజును కలుసుకున్నాడు ఆయన ఎందుకు వచ్చింది తెలియడంలేదు కాని నేపాలులోకమ్యూనిస్టుల రహస్య ప్రవర్తనకార్యాన్ని గురించి నేపాల్ మహారాజు, సర్ ఆర్చిబాల్డ్‌నై చర్చించి ఉంటారని తెలుస్తుంది ఒక వారము రోజులపాటు నై యిక్కడ ఉంటాడని తెలుస్తున్నది

దక్షిణభారతవయోజన విద్యానిధి

ప్రభుత్వ ఉత్తరువు

తిరుపతి, జనవరి 16 దక్షిణ భారత వయోజన విద్యానిధికి గాను జిల్లా బోర్డులు రు 100 వరకున్ను, పురపాలక సంఘములు రు 50/- న్ను, మేజరు పంచాయతీలు రు 25/ వరకున్ను, దక్షిణ భారత వయోజన విద్యా సంఘం వారికి ఇవ్వవచ్చునని ప్రభుత్వం వారు వుత్తర్వులు పంపియున్నారు ప్రస్తుతము తమ బడ్జెటులోలోటు లేక పోతేనే యీ విధంగా ఇవ్వవచ్చునని తెల్పియున్నారు

ఫిబ్రవరి 3 నుండి 7 వ తేదీ వరకు జరుగబోయే వయోజన విద్యా వారపు త్సవములలో జిల్లా కలెక్టర్ గార్లతో స్థానిక సంస్థల వారు సహకరించ వలయునని యీ, తమ జెనరల్ నిధి నుండి సాధ్యమైనంత తక్కువ ధనము ఖర్చు చేయవచ్చునని యు తెల్పియున్నారు

నగర పరిశుభ్రత

మదరాసు, జనవరి 16 మేయరు డాక్టరు పి వి చెరియనుగారు యిట్లు ప్రకటించుచున్నారు

నగరాన్ని పరిశుభ్రంచేయు కార్యక్రమం గత ఆదివారం నేడు ప్రారంభించినది బాగుగ కొనసాగుతున్నది ఉదయం 6 గం కు మొదలవగా, డిప్టీ మేయరు హెల్త్ ఫీసరు అన్నిడివిజనులకు పోయితిమి. పురవాసులు, కార్పొరేటర్లు, అధికారులు, సివిక్‌సంఘాల అందరు గూడ బాగుగ తోడ్పడిరి కార్పొరేషను తరఫున, వారందరికి కృతజ్ఞత తెల్పుచున్నాను ప్రతి ఆదివారం యీరీతిగ చేసినచో మారికూడేము లన్నియు త్వరలో బాగుపడగలవు కార్మికులు వారంవారం యీ కార్యం జరుపడంగా జరుగునట్లు తోడ్పడగోరెదను

చక్కెర ఫాక్టరీలు

లైసెన్సులేనిది చక్కెర తయారుచేయరాదని యీ నెల 15 వ తేదీనుండి మదరాసు ప్రభుత్వంవారు అమలుజరిపిన ఉత్తరవు విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణ, బళ్లారి, వ ఆర్కాడుమున్నగు దక్షిణ జిల్లాలపర్తించునని ప్రకటించబడెను ఈ ఉత్తరవునందు పేర్కొనబడిన ఫాక్టరీ నిర్వచనముయిట్టుగలదు

(1) గత ఏడాదిలో ఏ ఒకరోజయిన పదిమంది పనిచేయుచున్నది

(2) వాష్పయంత్రాలుండి వాటి ద్వారా చక్కెరచేయునట్టిది

(3) విద్యుచ్ఛక్తి, లేక ఆయిలు ఇంజను వరకులో పనిచేయునది ఈ మూడిరి కానిచో ట్లగృహపరిశ్రమ చెల్లుంలేక నాటుచక్కెర తయారుచేయబడు వారికి యీ ఉత్తరువు వర్తించదు

MARGO SOAP
The ideal soap
మార్గో సబ్బు
అచ్చమైన వేపనూనెతో తయారు చేయబడినది నాణ్యమగు సబ్బు అది మృదుల పరచుటకు క్రిములను సంహరించుటకును పేరొందినది. మనోహర సువాసన గలిగిన రమ్యమైన సబ్బు అతి సుకుమారమైన చర్మమునకు గూడ చెరుపుజేయదు
A Calcutta Chemical Product


దీర్ఘకాలం మన్నికకు
Exide
ఎక్సైడ్ బ్యాటరీలు
కార్లకు, ట్రక్కులకు, బస్సులకు.
దక్షిణ ఇండియాలో మెయిన్ సర్వీస్ ఏజంట్లు డిస్ట్రిబ్యూటర్లు:— ది జనరల్ ఎలక్ట్రికల్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మదరాసు, బెంగుళూరు, కోయంబత్తూరు పికింద్రాబాద్

గులాబీ పూవుల
శీతల నవనీతము
చలికాలములో శరీరమునకు నిత్యము వాడవలెను
అందమునకు, లావణ్యమునకు మంచిదోహదము
బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి కాన్పూర్
ఏజంట్లు ఎ కే దేశాయ్ గూండర్ అండ్ కంపెనీ,
41, బందరు వీధి, మదరాసు

రహదారి నియమములు
మీ భద్రతకొరకే


ఎల్లప్పుడు వేగపరిమితిలోనే పొమ్ము
వేగంగా తోలుట అపాయకరమైన ప్రాంతాలలో వేగపరిమితులు విధింపబడియున్నవి వాటిని నిర్లక్ష్యం చేస్తే మీరు యితర ప్రాణాలకేగాక మీ ప్రాణానికి కూడా హాని కలిగించగలరు
రహదారి నియమములు, సూపర్ ఇండియా టైర్లవలనే, మీ భద్రతకొరకే నిర్దేశింప బడినవి


ఎరుపు రింగును గమనించుడు
సూపర్ ఇండియా టైర్లలో సర్వోత్తమమైనవి.

సంయుక్తరాష్ట్ర కాంగ్రెస్‌సభ్యులపై శిక్షణాచర్యకు ఆలోచన

లక్నో, జనవరి 16 సంయుక్తరాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పార్టీవారి సమావేశం యీనాడు జరిగింది ఈ సమావేశంలో త్రియుతులు కమ్యంతిరాయ్, రాహుబీర్ కాహై, త్రిలోకసింగ్, రాధేశ్యామ్‌శర్మ అనే నలుగురు పార్టీ సభ్యులమీదా క్రమశిక్షణ చర్య తీసుకొనే విషయమై రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకూ అయిదు గంటల పాటు చాలా తీవ్రంగా చర్చించారు

వీరు నలుగురూ కాంగ్రెస్ పార్టీలోని మైనారిటీ వర్గానికి చెందినవారు త్రిలోక్ సింగ్‌గారు వీరి నాయకుడు ఈ మైనారిటీవర్గంవారు మొన్న 8 వ తేదీన జరిగిన సమావేశంనుంచి అనుమతి నూచకంగా బహుటికివెళ్ళిపోయారు వీరు 30 మంది చేసిన వార్తలుచేసి కాంగ్రెస్ అధ్యక్షులకు ఒక అభియోగపత్రాన్ని ఇటీవల దాఖలు చేశారు

ఈ సమావేశారంభంలో ఆ అభియోగాలను ఖండించుతూ పండిట్ గోవింద వల్లభపంత్‌గారు ప్రసంగించారు

కమ్యంతిరాయ్‌గారూ, హుబీర్ సింగ్‌గారూ తమ అభియోగాలను ఉపసంహరించుకొని, ఏ విధమైన పరతులూ లేకుండా క్షమార్పణ కోరారు వీరిద్దరినీ క్షమించటానికి కార్యవర్గము తీర్మానించింది త్రిలోక్‌సింగ్‌గారి విషయం, ఆయన ప్రవర్తన, పార్టీ నుంచి తొలగించివేయటానికి తగినట్టుగా వున్నదని కార్యవర్గం నిర్ణయించింది కాని వచ్చే సమావేశానికి, కాదు స్వయముగా హాజరయి సంజాయిషీ చెప్పుకొనే సావకాశ మిచ్చారు రాధేశ్యామ్‌గారివిషయములో పార్టీనుంచి యెందుకు తొలగించరాదో సంజాయిషీ యివ్వవలసిందిగా కోరటానికి తీర్మానించారు

అల్పసంఖ్యాకవర్గంవారు రాష్ట్రపతికి దాఖలుచేసిన అభియోగపత్రంలో అధికారంలోవున్నవర్గం తమవర్గాన్ని బలపరుచుకోవటంకోసం, క్రమ అక్రమదాధాలంటూ చూడకుండా సర్వవిధాలా ప్రయత్నించుచున్నారనీ ప్రభుత్వ యంత్రాంగాన్నీ, కాంగ్రెస్ యంత్రాంగాన్ని తమ వర్గాభివృద్ధికోసం యిష్టంవచ్చినట్టు వినియోగించుకుంటున్నారనీ తెలియజేశారు

జనపనార రవాణా

పటేలు సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 16 ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేలు కలకత్తాలో భారతీయ జనపనార మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులను కలుసుకొని వారితో జనపనార సప్లయి విషయమై చర్చలు జరిపి అస్సాంలోను ఉత్తర బీహారులోను నిలవ ఉన్న జనపనారను కలకత్తాకు త్వరత్వరగా రవాణా చేసినట్లయితే, మిల్లులు యిబ్బంది చాలవరకు తీరిపోతుందని యీ సంప్రతింపుల ఫలితంగా తేలింది అస్సాం పట్నము బెంగాలు రైల్వేమీద భారత ప్రభుత్వ రైల్వేశాఖవారు అప్పుడే యిందుకు తగిన ఏర్పాట్లు చేసిరి పాకిస్తాన్‌లో అటకాయించబడిన జనపనార అనుకున్నంత శీఘ్రంగా విడుదలకావడంలేదు దీనికి పాకిస్తాన్ సుంకముల శాఖవారు బాధ్యులుకారనీ, చివరిమజిలీ అయిన దర్మానవద్ద జిల్లా అధికారులూ రహస్య వ్యాపారసీర పరిశోధకశాఖవారూ ఏదో మీన పెట్టి అటకాయిస్తున్నారనీ తెలియవచ్చింది

డాక్టర్ సుబ్బరాయన్

సింగపూర్, జనవరి 17 ఇండోనీషియాలోని భారత రాయబారి డాక్టర్ పి సుబ్బరాయన్ సింగపూర్ మీదుగా ఇండియాకు వస్తున్నారు. రిపబ్లిక్ అవతరణ ఉత్సవాల నాటికి తాను ఢిల్లీలో వుంటానని, అవతరం మద్రాసు వచ్చి ఫిబ్రవరి నెలాఖరకు తిరిగి ఇండోనీషియా చేరతానని తెలియజేశారు

ఢిల్లీ నుండి కొన్ని ప్రభుత్వ కార్యాలయాల మార్పు

న్యూఢిల్లీ, జనవరి 16 ఢిల్లీనుంచి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను మార్చి మరో చోటుకు పంపించి వేయటానికి యేర్పాటు చేయబడిన ప్రణాళికను మంత్రివర్గం ఆమోదించింది మొత్తం 4,500 సిబ్బంది గల 20 కార్యాలయాలు మార్చి 31వ తేదీకి ఢిల్లీనుంచి తరలించబడతవి

రిపబ్లిక్ పార్లమెంటుకు ఒరిస్సా కొత్త సభ్యులు

కటక్, జనవరి 16 ఇండియా పార్లమెంటులో ఒరిస్సా ప్రతినిధులుగా వ్యవహరించటానికి గాను, ఒరిస్సా శాసన సభ యీ దినమ ఐదుగుర్ని ఎన్నుకున్నది

శ్రీయుతులు విజయకుమార్ పాణి, మోతీలాల్ పండిట్, మహమ్మద్ హసీమ్ జగన్నాథ్ దాస్, జగన్నాథ్ మిశ్రాగార్లు వీరు అయిదుగురూ కాంగ్రెస్ పార్టీ సభ్యులే.

నోటీసు

కాకినాడ సబ్‌జడ్జి నేటు కోర్టులో S C 558/1941 E P 392/1942 వాదులు పేపకాయల వంకటేశ్వర్లు వగైరా ప్రతివాదులు తొమ్మన రామస్వామి వగైరా

ఈ నంబరు డిక్రి బాకీ క్రిందను ప్రతివాదులు తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి 1 2-1950 తేదీని వేలం జరుపబడును పాడదలచుకొన్నవారు కోర్టుకు 10 గంటలకు వచ్చి పాడుకొనవలయును కాలపిన సంజాయిషీ వాది అడ్వొకేటు గారి ఆఫీసులో దొరకును

ఆస్తి షెడ్యూలు - తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకా ద్రాక్షారామ సబ్ రిజిస్టరులో చేరిన దుప్పుడు గ్రామము తాలూకు

రిసర్వె	జిరాయితీ యానాం	పరిమితము
248/2	యానాం మెరక	0-84
250/2	పల్లం యానాం	1-49
250/1	కమ్మా వారాయతీ పల్లం	2-59
249/3	దర్మిలా యానాం పల్లం	0-67
363/2	దర్మిలా యానాం పల్లం	1-55
254/2	దర్మిలా యానాం పల్లం	0-7
254/5	దర్మిలా యానాం పల్లం	0-20
		7-42 సెంట్లు

భూమిన్ని అందలి నానావిధ ఫలవృక్షములు నీటి వసర్లు మామూలు మార్గము యీజి మెంటు హక్కులు సహా

కాకినాడ 12-1-50 | (సం) యం భీమశంకరం, బి ఏ, బి ఎల్, డిక్రీ హోల్డర్లు తరపు వకీలు

నోటీసు

నెల్లూరు అడిషనల్ సబ్ జడ్జి కోర్టులో E P 154 of 1949 O S 186 of 1947 వాదులు Gudur Bharat Mica Company represented by its Partners 1 గుంటూరు వెంచయ్య నాయుడు, 2 మలిశెట్టి వెంకయ్య నాయుడు ప్రతివాది తిరుమూరు వెంకటరమణా రెడ్డి

ఈ నెంబరున ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని వాదులు యాలమునకు కోరినందున B షెడ్యూల్ దాఖలా యిందు క్రింద వివరించిన ఒకటా తీయటము ఆస్తిని నెల్లూరు జిల్లా కోర్టువద్ద 1950 సంవత్సరము ఫిబ్రవరి నెల 20-వ తేదీ ఉదయము 10 గంటలకు మొదలు సాయంత్రము 5 గంటలవరకు బహిరంగమైన యాలము పద్ధతుబడును కాన కొనదలచుకొన్నవారు ఆ దినము పై కోర్టువద్ద హాజరై పాటలు పాటుకొనవచ్చునని నిన్ని ఆస్తి వివరములు తెలియుకొనగోరువారు వాదుల అడ్వకేటు గారి ఆఫీసులో కనుగొనవచ్చునని యిందు ల్ల ప్రచురణ చేయడమయినది

ఆస్తి షెడ్యూలు

ఐటము 1 రాపూరు సబ్ రిజిస్టరులో చేరిన పెరుమాళ్లపాడు మజిరా తుమ్మలతిలుపూరు గ్రామములో పట్టా సర్వి బాప్తు పూర్తి విస్తీర్ణం నెంబరు నెంబరు

225	144	పెట్టా యి 9-53 టలో

అనుభవ విస్తీర్ణం యీ ఆస్తిలో సమిష్టిన హక్కు అనుభవము గల 1/9 భాగము య 2-17 ట్లు

147/2	1 40
147/8	7-84
148/B	0-75
కప్లు య	19-52 ట్లు

షరా, ఈ యావత్తు విస్తీర్ణము య 19-52 ట్లలో వుండు మహాలక్ష్మి మైకా మైనలోనున్నూ సమస్త పట్టడములో నున్నూ సమిష్టయిన 1/9 భాగము హక్కున్నూ గనిపద్ద వుండు ప్రతి వాది తాలూకు బాయిలర్లు, యింజను, Steams వగైరా సామానులున్నూ Oil Engines 2, Dynomos 2 ఈ యావత్తు ఆస్తి సర్కారు పాటరు 25,000/-

B షెడ్యూలు దాఖలా ఆస్తిమీద యీ డిక్రి చార్జి తప్ప యితర చార్జిలు వగైరాలు యేవిన్ని అమలులో లేవు

(సం) యం రామకృష్ణయ్య, వాదుల అడ్వకేటు, 8-1-50. దండాయుధపురం, నెల్లూరు

టెండరు

చెంగల్పట్టు జిల్లాబోర్డు, పైదాపేట ఇండుమూలమున తెలియపరచున దేమనగా 1950-51 వ సంవత్సరమునకు చెంగల్పట్టు జిల్లాబోర్డు పరిపాలనాక్రింద ఉన్న లోకల్ ఫండ్ మరియు రూరల్ డిస్పెన్సరీలకు తయారుచేసిన మందులు (దేశీయ, సిద్ధ, ఆయుర్వేద, యునానీ) సప్లయిచేయుటకు ఆమోదింపబడియున్న ఫార్మసీల (Recognised Pharmacies) నుండి సీలు వేసిన టెండరు పంపగోరెదము

టెండరుకోటేసు కామీ దినవసంతకముగల వారి ఆఫీసునుండి పొందవచ్చును టెండరు చేరటకు ఆఖరు తేదీ 31-1 50

వి కె రామనాథమి మొదలియార్, అధ్యక్షుడు

భారతీయులు నేర్చవలసిన విద్య

ధర్మవరంలో విశ్వనాథ సత్యనారాయణగారి ప్రసంగం

ధర్మవరము, జనవరి 15 అనంతపుర జిల్లాలో కవిజయంతి సందర్భమున విచ్చేసిన విశ్వనాథసత్యనారాయణగారు ప్రత్యేకాహ్వానముపై నిన్న నిదటి కరుదెంచిరి సాయంకాలము కళ్యాణపరమేశ్వరి దేవాలయమున కదిరి హైస్కూలు హెడ్మాస్టరు హెచ్ ఎస్ రమణగారి అధ్యక్షతన జరిగిన సారస్వతాభిమానుల సభలో పాల్గొని ప్రసంగించిరి మొదట అధ్యక్షుడు పరిచయ ప్రసంగము చేసిరి

సత్యనారాయణగారు తమ ప్రసంగమున మొదట ఈ సభ దేవాలయమున జరుగుట సముచితముగా నున్నదని, యిదియే కళా విద్యానిలయములని, పూర్వము దీనిలోనే సారస్వతచర్చలు జరుగుచుండెననీ ఇట్టి చోట్ల విద్యాబోధ జరుగుచూ క్రమశిక్షణ సులభముగ అలవడునని నడివిరి ఇటీవల తాము లక్నోలో జరిగిన భాషాపేత్త సమావేశమునకు వెళ్లినప్పుడు తెలుగు తియ్యదనమునుగూర్చి ఉపన్యసించగా సభాసదులు, 'తెలుగు అంత గొప్పదా? దాని నేర్చుట కెంతకాలము పట్టును' అని అడిగిరని 'మీరు స్వభాషా పారంగతులు కాన మా భాష నేర్చుటకు ఆరునెలలు కంటె నెక్కువ పట్టదని తామనిరని తెల్పిరి తాము హిందీని 3 నెలలో నేర్చితి ననిరి మాతృభాషను చక్కగా నేర్చిన వారు పరభాషలను సులభముగా నేర్చుననిరి

నా కా మంత్రిపదవిచ్చిన [26-1-50 నుండి యీ యింగ్లీషు బట్టల్నీ మూసి వేయుదును ఛాందసులనబడే దేశభాషా పండితులచే కమ్మని విద్యను బాలురకు నేర్పింతును మన ఇతిహాసములలో పురాణములలో శాస్త్రములలో వేదములలో ఈ సైన్సు, ఫిజియాలజీ మున్నగునవి యెంత చక్కగా పొందుపఱచబడియున్నవో వివరింతును అరుణములో పిడుపు పాటును తప్పించుకొనుటకు చూపించిన మార్గము నందరి ననుసరింపజేసి యీ చెత్త ఆటంబాబుల నవలీలగా తప్పించుకొను మార్గము వెల్లడింతును వేదశాస్త్రార్థుల చదివి తపస్సంపన్నులై సమస్త ప్రపంచమునకు మార్గదర్శకులు కావలసిన మనము పాశ్చాత్య ప్రపంచముతోపాటు మము ఏ క్రొత్త మార్గాణ స్త్రములు వచ్చునో యని యల్లాడి పోవుచుండుటకంటె దూర దృష్టి మేమి? అని ప్రసంగము ముగించిరి

తర్వాత సత్యనారాయణగారు సభ్యుల కోరికపై, కిన్నెరసాని పాటలను పాడి, రాయణ కల్పద్రుమములో కొన్ని పద్యములు జదివిరి

తర్వాతి అధ్యక్షుడు దుపన్యాసకుల ప్రతిభను పొగడి యిట్టి కవులు ప్రజాసామాన్యము నద్యోధించి లోకకల్యాణమున సమకూర్చ వచ్చునని శ్రీనివాసాచార్యులుగారు దేశభాషా పండితోపాధ్యాయులకు సత్యనారాయణగారి యుపన్యాసము మిక్కిలి ప్రోత్సాహము కలిగించినదని జ్వాలాపురము వీరరాఘవాచార్యులుగారు సత్యనారాయణగారిని యధోచితముగా సన్మానింప నిశ్చయించితిమనియు శ్రీమంతులు చందాల నిచ్చుచున్నారనియు నడిరి

రాత్రి చాల ప్రొద్దుపోవువరకు స్థానిక భాషాభిమానులు పెక్కురు సత్యనారాయణగారితో ఇష్టాగోష్ఠి జరిపిరి నేడు వారిచుటనుండి పెనగొండకు చరిత్రప్రసిద్ధ స్థలముల చూచుటకై సహచరులతోపాటు వడలిరి (స్వ వి)

సంగ్రహ వార్తలు

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పట్టణ క్రైస్తవ సంఘమువారు బూధరన్ పిల్లలో సమావేశమై, యిక్కడ జరగబోవు ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవసమావేశాలకుగాను కె మోజెస్, డి మహాళి, కె ఆనందం, జె యోహాన్ గార్లతో ఒక అర్రాంజిమెంటు కమిటీని నియమించారు

స్థానిక సబ్ మాజిస్ట్రీటుగారు మద్య నిషేధచట్టంక్రింద జి అప్పారావు, కె సూర్యన్న, వీరన్నలకు మరియొకసారి ఒక్కొక్కనికి 3 నెలల కఠినశిక్ష విధించారు

ఆకుతీగపాడు గ్రామంలో ఈ నెల 18 వ తేదీన ఉచితరాత్రి పాఠశాల ప్రారంభోత్సవము జరిపారు ఈ సందర్భములో పెమ్మరాజు రామచంద్రరావు గారి అధ్యక్షతన సభ జరిగింది

కురుమద్దాలి

ఈ నెల 14 వ తేదీన గురువారం తాలూకా కురుమద్దాలిగ్రామ హరిజనవాడలో హరిజనసేవా మితివారి ఆధ్వర్యాన ఒక బహిరంగసభ జరిగెను దీనికి గుళ్ళపల్లి రామబ్రహ్మంగారు అధ్యక్షతవహించిరి ఇట్టగుంట సుబ్బారావుగారు మొదలగు వారు వారిజనాభివృద్ధి ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించిరి

కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లా ప్రాంతాలతో కొత్త జిల్లా

ఏర్పాటుకు కృషిచేయడానికి సంఘం ఏర్పాటు

కంభం జనవరి 15 కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల కూడలియగు కంభం మార్కాపురం ప్రాంతాలు కంద్రముగను తన మండలము (జిల్లా) నిర్మించుటకై కృషిచేయుటకు యీ కింది సభ్యులతో నొక తాత్కాలిక సంఘ మేర్పడినదని గోళ్ళ సుబ్బరత్నం శ్రేష్ఠిగారు తెలియ జేస్తున్నారు అధ్యక్షులు గోళ్ళ సుబ్బరత్నము శ్రేష్ఠిగారు (కంభంపుర పాలక సంఘాధ్యక్షుడు) కార్యదర్శి ఉదయగిరి వెంకట కృష్ణయ్య కార్యవర్గము కె సి శేరభారెడ్డి (జిల్లా బోర్డు సభ్యుడు) డా॥ వి సీతారామరాజు, వై సాని సత్యనారాయణ (జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి), సంగుభొట్ల రామకృష్ణయ్య (పంచాయతీబోర్డు ఉపాధ్యక్షుడు)

సంఘోద్దేశ్యములు కర్నూలు జిల్లాలోని కంభం, మార్కాపురం తాలూకాలున్ను, దక్షిణ నెల్లూరు జిల్లాలోని దరిశి, పాదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలున్ను, గుంటూరు జిల్లాలోని ఒంగోలు, చినగొండ తాలూకాలతో నూతన జిల్లా నిర్మాణానికై కృషి చేయుట, మండలాభివృద్ధిశాఖకు సంగమేశ్వర ప్రాజెక్టున్ను, దానికి అనుబంధం కాగల కొర్తికనును కాలువ నిర్మాణము, కంభం వరద రాజుమ్మ చెరువు నభివృద్ధి పరచుట మొదలగు వ్యవసాయాభివృద్ధి పనులు గావించుట, ఈ ప్రాంతమున గల అపారఖనిజ సంపత్తిని అభివృద్ధి చేయుట, నూతన జిల్లాలో ఒక కళాశాల ఏర్పాటు చేయుట, ఈ జిల్లాలో మద్రాసు కలకత్తా రైలుమార్గమున, మద్రాసు బొంబాయి రైలు మార్గమును కలుపుటకు కంభం నుండి కడపకు, కంభంనుండి సింగరాయకొండ, ఒంగోలునకున్ను కలుపునటువంటి రైలు మార్గమును వేయుటకు ప్రయత్నించుట

గుంటూరు రెడ్‌క్రాస్ సొసైటి సభ్యుల సమావేశం

గుంటూరు, జనవరి 16 గుంటూరు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల సమావేశము నిన్న సాయంత్రము యక్ కనకసుందరంగారి అధ్యక్షతను జరిగింది భారతనూతన రాజ్యాంగ అవతరణ దినోత్సవమును జరుపు నిమిత్తం కార్యక్రమం నిర్ణయించుటకు ఒక కమిటీని ఏర్పాటుచేసిరి

గుంటూరు గిల్డు ఆఫ్ సర్వీస్ వారి సమావేశము నిన్న సాయంత్రము రెడ్ క్రాస్ భవనములో జిల్లా కలెక్టరు యక్ కనకసుందరంగారి అధ్యక్షతను జరిగింది శ్రీమతి రుక్మిణీ ప్రభాకరరావు నాయుడుగారు రాజీనామా యివ్వగా జిల్లాకలెక్టరుగారి భార్య శ్రీమతి కనకసుందరంగారిని గిల్డుకు అధ్యక్షురాలుగా ఎన్నుకొనిరి ఇండియన్ రిపబ్లిక్ దినమును తగువిధముగా జరుపుటకు నిర్ణయించి ఒక కమిటీని ఏర్పాటుచేశారు

జిల్లా కలెక్టరు శ్రీ యస్ కనకసుందరంగారి ప్రోత్సాహముచే ఈ దినము కలెక్టరుగారి ఆఫీసునందు చాలమంది అధికార, అనధికార పురప్రముఖులుసమావేశమయి యిండియన్ రిపబ్లిక్ దినమును జరుపు నిమిత్తం కార్యక్రమం నిర్ణయించుటకు అధికార సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేసిరి

శ్రీ భారతీ సమితి సభ

పామర్రు, జనవరి 10 శ్రీ భారతీ సమితి సభ వి విశ్వనాథం గారి అధ్యక్షతను నిన్న సాయంకాలం పామర్రు బోర్డు హైస్కూలులో జరిగింది కోగంటి దుర్గా మల్లికార్జున రావుగారు 'తుభాషానుభిభత్సము' అను పద్యములను జదివారు 'కవిత్వము నాడు నేడు' అను విషయమును గూర్చి అక్కి పెద్ది సూర్యనారాయణ, శ్లేషకవిత్వమును గూర్చి డి వెంకటరాజు, శ్రీనాథుడు, పోతన అను విషయమును గూర్చి, టి వి సుబ్బయ్య, వృత్తి విద్యను గూర్చి వి భ్రమరాచార్యులు గారలు ప్రసంగించారు అధ్యక్షులు మాతృభాషను గూర్చి ప్రసంగించారు కోగంటి దుర్గా మల్లికార్జున రావుగారి అభివందనముతో సభ ముగిసింది

నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం

నెల్లూరు, జనవరి 14 స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానమునందు నేటి సాయంత్రము డి సి రాఘవయ్యగారి అధ్యక్షతక్రింద పురవైశ్యుల సమావేశము జరిగినది కోట వెంకటరంగం, యెలిశెట్టి సుబ్బరాయుడు, వై వంకటేశ్వర్లు, జవ్వాజి సుబ్బరాయుడు, పైడా సుబ్బరాయుడు మున్నగువెద్దలు ఉపన్యసించిన పిమ్మట "నెల్లూరు మండల ఆర్యవైశ్య సంఘము" అను పేర ఒకసంఘము స్థాపింపబడెను

గ్రంథాలయాల గ్రాంట్లు

గ్రంథకర్తలకు, ప్రకాశకులకు విజ్ఞప్తి

పటమటలంక, జనవరి 15 ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణంగారిట్లు వ్రాస్తున్నారు

మదరాసు ప్రభుత్వమువారు రాష్ట్రములోని పబ్లిక్, పంచాయతీ, గ్రామ సంఘాల గ్రంథాలయాలకు 1949-50 వ సం॥లో యివ్వదలచిన గ్రాంటులు జాబితాలు తయారై జారిరైనవి ఈ మొత్తములతో నూతన గ్రంథములను తెప్పించుకోవలసిన విధి గ్రంథాలయాలపై వున్నది ఈ విధి నిర్వహణములో ఆయా గ్రంథాలయాలకు తోడ్పడుటకై ప్రస్తుతం వెలకుదొరికే తెలుగుగ్రంథాల వివరాలను మేము సేకరించుచున్నాము మాయీపనికి గ్రంథకర్తలయు, ప్రకాశకులయు సహకారము అవసరము ఈ సహకారము ఉభయులకు మేలొనగూర్చును కనుక కార్యదర్శి, ఆంధ్ర గ్రంథ సంఘము, పటమటలంక (వయా) విజయవాడ చిరునామాకు పుస్తకాల కేటలాగులుగాని, వ్రాతజాబితాలు గాని, ఒక్కొక్క పుస్తకమే ప్రచురించినవారు పేర, గ్రంథకర్త, సైజు, పుటలు వెల మున్నగు వివరాలుగాని గ్రంథకర్తలు, ప్రకాశకులు వెంటనే అందజేయ వలసిందని కోరుచున్నాను

ఆంధ్ర మహిళాగానసభ

రాజమండ్రి, జనవరి 14 ఆంధ్రమహిళాగానసభ 18 వ వార్షికోత్సవము 1950 జనవరి ఆఖరు వారములోగాని, ఫిబ్రవరి మొదటివారములోగాని, రాజమహేంద్రవరము నాళమువారి క్షత్రమునందు జరుగును అందు జంత్ర, గాత్రములలోను, భరతనాట్యములలోను, పోటీపరీక్షలు జరుపబడును భరతనాట్యము లన్నిటిలోను ప్రథములుగా ఎన్నుకోబడువారికి బహుమానమివ్వబడును వీణకు (రోలింగుకప్పు) జంత్రగాత్ర, భరతనాట్యములకు రజత పాత్రలు బహుమాన మొసగబడును పరములు తెలుపుకొనగోరువారు, అధ్యక్షురాలు, నాళం సుశీలమ్మగారి పేరగాని, కార్యదర్శిని న చ రంగమన్నారమ్మగారి పేరగాని, గ్రామవులెన పోటీలలో పాల్గొనువారు జనవరి 23 వ తేదీలోగా దరఖాస్తు ఎంపవలెను అని న చ రంగమన్నారమ్మగారు వ్రాస్తున్నారు

అఖిలభారతకిసాన్ జాతీయ దినోత్సవం

సూర్యాపేట జనవరి 14 ఈ రోజు సాయంత్రం 4 గంటలకు గాంధీపార్కులో కిసాన్ జాతీయ దినోత్సవం తెలంగాణా కిసాన్ సంఘాధ్యక్షులు వి బాస్కర్రావుగారి అధ్యక్షతన జరిగింది ఈ పథకపురప్రముఖులు ఇతర గ్రామములనుండి రైతులు వచ్చారి టి వి కృష్ణమాచార్యులు "వందేమాతరం" అను గీతాన్ని ప్రార్థన చేశారు అధ్యక్షులు రైతు సంఘాల ప్రాధాన్యతను గురించి మాట్లాడారు తరువాత డిశంబర్ 17, 18 ల్లో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆచార్య రంగా గారి తీర్మానమును ప్రజలందరకు డా॥ జి హెచ్ వి శర్మగారు చదివి వినిపించిరి తదుపరి రైతుసంఘాల అభివృద్ధిని గురించి వారిలో చైతన్యం కలిగించుటకు అనుసరించవలసిన విధానాలు, వ్యవసాయ ఉత్పత్తి, అభివృద్ధి, వీటిగురించి ఈ తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి గవ్వా అమృతరెడ్డిగారు తదితర ప్రముఖ నాయకులు ప్రసంగించిరి

ఈ తాలూకాకు చెందిన అన్నారం గూడెంలో గవ్వా అమృతరెడ్డిగారి అధ్యక్షతన రైతు జాతీయ దినోత్సవం చేయబడెను వి భాస్కర్రావుగారు రైతుల అభివృద్ధి గురించి సహకార సంఘాలను గురించి రైతులకు తెల్పిరి (స్వ వి)

కడప జిల్లా సోషలిస్టు యువజన సమితి సేవకుల సభ

కడప, జనవరి 10 ఈ జిల్లా సోషలిస్టు యువజన సమితి సేవకుల సభ ఎన్ సి గంగిరెడ్డిగారి అధ్యక్షతను మొన్న సాయంకాలం జిల్లా సోషలిస్టు కార్యాలయంలో జరిగినప్పుడు అధ్యక్షులు సోషలిజాన్ని గురించి ప్రసంగించారు పారస్వాహక్కుల విషయంలో బ్రిటీషు ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే నేటి ప్రభుత్వం కూడ అవలంబిస్తున్నదనీ, యీ పద్ధతిని విరమించవలసిందని ప్రభుత్వమును కోరుచూ ఒక తీర్మానం చేశారు ప్రతి పాఠశాలయందును ప్రభుత్వమే హాస్టలు ఏర్పాటు చేయవలెనని కోరారు

నంద్యాల పద్ద బస్సు బోల్తా

డ్రైవరుమరణం. పలువురికి గాయాలు

(స్వకీయ విలేఖరి)

నంద్యాల, జనవరి 17 బాగలమర్రి ఈ ప్రాంతమ్యా నడిచే కర్నూలుశాఖ బస్సుసర్వీసులారి ఎం జి క్యు 449 నంబర బస్సు నిన్నసాయంత్రము యిక్కడికి దాదాపు 4 మైళ్ల సమీపమున 5 వ్రేడ్డు తిరుగుటలో తల్కిందులుగా పడిపోయెనని ఆ బస్సు డ్రైవరు యిరుంసాహెబు వంటనే మరణించెను ప్రయాణికులలో పెక్కండ్రకు దెబ్బలు దగిలెను కొందరు తీవ్రగాయములకు లోనైరి వారిలో 20 మందిని స్థానిక గవర్నమెంటు ఆస్పత్రిలో డిప్టిరి సివిల్ అసిస్టెంటుసర్జను డాక్టరు శివారెడ్డి, లేడీ డబ్ అసిస్టెంటు సర్జను డాక్టరు మేరీ ఆండ్రూస్ గార్లు దెబ్బలు తగిలినవారికి వెంటనే వలయుచికిత్సగావించిరి

ప్రమాదము జరిగినప్పుడు ఆబస్సును నడుపుచుండెనని దెల్పబడిన ఆబస్సు కండెక్టరును పోలీసువారు అరెస్టు చేసిరి

ఖమ్మంమెట్టులో విద్యార్థి సంరక్షకుల సమావేశం

ఖమ్మంమెట్టు, జనవరి 16 ఈ నెల 12 వ తేది సాయంత్రం స్థానిక హైస్కూలు విద్యార్థుల సంరక్షకుల దినము జరుపబడినది సమావేశానికి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు వరంగల్లు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొలిపాక వెంకటరమణరావుగారిచే ఆటలోనూ, వ్యాసపోటీలయందునూ గెలుపొందినవారికి బహుమతులు యివ్వబడినవి బచ్చు సింహాద్రిగారి చే ఖాదీ ప్రదర్శనం, విద్యార్థులచే హరిశ్చంద్ర నాటక ప్రదర్శనం జరుపబడినవి

కమ్యూనిస్టుల ఘాతుక చర్యలు

పదమూడవ తేదీ రాత్రి ఖమ్మంమెట్టు తాలూకా గొల్లెనపాడు గ్రామంపై కొందరు దుండులు దాడిచేసి ఏనూరి వీరయ్య అను ప్రముఖ రైతును హత్య గావించారు మరి యిరువురు స్త్రీలను తీవ్రంగా హింసించారు ఈ దుండులు కమ్యూనిస్టు దళాధిపతులైన చుండూరి నరసింహారావు, ముల్లెల వెంకటేశ్వర్లు నాయకత్వమున వచ్చినారని భావించబడుచున్నది (స్వ వి)

తాడేపల్లి గూడెం తాలూకా యాదవ సంఘవార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, జనవరి 14 ఈ తాలూకా యాదవసంఘ తృతీయ వార్షికోత్సవం మొన్న శ్రీ కృష్ణాబాలాజీ టాకీసుహాలులో డా॥ గ్రావిడి కేశవరావుగారి అధ్యక్షతను జరిగింది యాదవుల పరిస్థితులు, సంఘ ఆవశ్యకతను గురించి పలువురు ప్రసంగించారు కొత్త సంవత్సరానికి సంఘ అధ్యక్షుడుగా టి వెంకటరత్నం, కార్యదర్శిగా జి అప్పారావుగార్లను ఎన్నుకొన్నారు

నవాబు పాలెం మార్కెటింగు ఫెడరేషన్

నవాబుపాలెం మార్కెటింగు ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం వేమూరి గోపాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగింది ఎం జగ్గారావుగారిని అధ్యక్షుడు గాను, వేమూరి గోపాలకృష్ణమూర్తి గారిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు (స్వ వి)

స్వామి వివేకానంద జయంతి

ఉరవకొండ, జనవరి 14

స్థానిక చేనేత కాంగ్రెసువారి యాజమాన్యమున నేడు స్వామి వివేకానంద జయంత్యుత్సవము జరుపబడినది మధ్యాహ్నము శ్రీ సాయిసాధ సినిమాహాలులో ప్రణవానందస్వాము అధ్యక్షతక్రింద సభ జరిగింది స్వామిగారు వివేకానందుల వారి మతసంస్కరణను గురించి విపులముగా వుపన్యసించిరి తర్వాత సాధు లక్ష్మీనరసింహశర్మగారు వివేకానందుని సార్వజనిక సందేశమును గురించి వుపన్యాసించిరి

తెనాలి వస్త్ర వ్యాపారుల సంఘ వార్షికోత్సవం

తెనాలి, జనవరి 15 యీ రోజు సాయంకాలం 4 గం॥ లకు స్థానిక వస్త్ర వ్యాపారుల సంఘ వార్షికోత్సవం ఇమ్మడిచలమయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగినది దైవప్రార్థనానంతరం సంఘ ప్రధాన కార్యదర్శి, పెమ్మరాజు రంగారావుగారు కార్యక్రమ నివేదిక జరిపిరి అనంతరం వాణిజ్య పత్రికా సంపాదకులు అలపాటి సాంబశివరావు, భృగు బండి సుబ్బారావు గల్లపూడి సూర్యనారాయణ నందిపాటి వెంకటనారాయణ గార్లు సంఘ అభివృద్ధిని గురించి మాట్లాడిరి అల్పాహారానంతరం కార్యదర్శి పెమ్మరాజు రంగారావుగారి అభివందనాంతో సభ ముగిసింది (స్వ వి)

మనవిద్యావిధానం నవభారతరాజ్యాంగానికి తగిన పౌరులను తయారుచేసేదైవుండాలనిరాజన్ బాబు ఉద్బోధ

సాగర్, జనవరి 16 "విద్యార్థులను శీలసంపన్నులుగా చేయుటకు మన పాఠశాలలు తగినంతశ్రద్ధ వహించుటలేదు శీలమును పెంపొందించు శిక్షణ మొసంగిన యెడల చాలా లాభము కలుగును ఇట్టి శిక్షణను పొందిన విద్యార్థులు యువకులు చక్కానిలేని నావలె ప్రచండ వాతోద్ధతమైన సముద్రమునకు బలికారు" అని రాజ్యాంగ పరిషద్అధ్యక్షులగు డాక్టరు రాజేంద్ర ప్రసాద్ గారు సాగర్ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాస మొసంగుచు చెప్పిరి

నూతన రాజ్యాంగవిధానము ననుసరించి వయోజనులందరికిని వోటింగు హక్కు వుండునని, వోటర్లే దేశపరిపాలకుల నెంచుకొనెదరని డా॥ రాజేంద్ర ప్రసాద్ గారు చెప్పుచు వోటర్లకు ధర్మాధర్మ విచక్షణ, దేశహితచింత యుండవలెననిరి ఇందుకు శీలసంపత్తి యవసరమని, ఎట్టి పరిస్థితులందైనను చలనైచ్యమునకు పాల్పడని వారు దేశమున కత్యవసరమనిరి ఇట్టి శీలసంపత్తిని మన పాఠశాలలు, విశ్వవిద్యాలయములు విద్యార్థులకు అలవరచవలెనని ఉద్బోధించిరి

గౌర్ మార్గము ననుసరింపుము

సాగర్ విశ్వవిద్యాలయ సంస్థాపకుడును, పోషకుడును, సారథియునైన శ్రీ॥ శేఠ్ హరిసింగ్‌గౌరుమార్గ మనుసరింపవలెనని రాజేంద్ర ప్రసాద్ గారు విద్యార్థులను కోరుచు యిట్లు చెప్పిరి - ధనికుడు తమ ధనమును స్వీయసుఖమునకు, భోగమునకు మాత్రమే ఉపయోగించుకొన గోరరాదని, తమ సంపదకు తాము ధర్మకర్తలని వారు భావించి యితరులకై దానిని వెచ్చింపవలెనని గాంధిమహాత్ముడు చెప్పుచుండెను ఈశావాస్యోపనిషత్తునందలి ప్రథమ మంత్రములోనే ఈ భావము 'తేనత్యక్తేన భుంజీథాః' అను వాక్యములో చక్కగా వ్యక్తపరుపబడినది మానవుడు ధన కనక వస్తువాహనాదిరూపమైన సంపదను స్వీయ భోగార్థముపయోగించుకొన గోరరాదని, దానిని త్యాగముచేయు వెనదీయగూడదని మంత్రార్థము శ్రుతి ఆజ్ఞేశము గౌర్ హరిసింగ్‌గౌరు తన జీవితకాలములోనే సొంత పేర్చెను నూతనముగా స్థాపితమైన ఈ విశ్వవిద్యాలయమునకును, ఈ విశ్వవిద్యాలయ విద్యార్థి బృందమునకును డా॥ హరిసింగ్ గారించిన భూరి దానముకంటె ఆతడు చూపిన ఉజ్వల పథము ఎక్కువ విలువకలదియున్నది

ఒకే రిపబ్లిక్ క్రింద భారతదేశ సమైక్యము

పదిరోజులలో భారత రిపబ్లిక్ అవతరింపనున్నదని, యీ సంఘటన ఒక్క భారతి చరిత్రలో మాత్రమేగాక యావత్ ప్రపంచ చరిత్రలోను అపూర్వమైనదని డా॥ రాజేంద్రప్రసాద్ గారు చెప్పుచు అనేక శతాబ్దములుగా దాస్యశృంఖలాబద్ధమై యుండిన భారతావని యిప్పుడు స్వతంత్రవాయువులను పీల్చుచున్నదనీ పూర్వము భారతదేశములో చిన్నచిన్న రిపబ్లిక్కులుండినప్పటికి భారతదేశమంతయు ఒకే రిపబ్లిక్ క్రిందికి తీసికొని రాబడుట యిదియే ప్రథమమనిరి రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన రాజ్యాంగ విధానము ద్వారా కాశ్మీరునుండి కన్యాకుమారివరకు, కథియవాడునుండి కాకినాడవరకు, కటకమునుండి కామరూపమువరకు గల విశాల భూభాగము ఏకప్రజాసత్తాక రిపబ్లికయ్యెననిరి వివిధ మతములకు జెందినవారు, వివిధభాషలు మాట్లాడువారు ఒకే రిపబ్లిక్ క్రిందనుండ సంతోషముతో సమ్మతించిరనిరి భారతదేశము రెండు ఖండములుగా విభజింపబడినప్పటికి ప్రస్తుత భారతదేశము చిన్నదికాదని, రష్యా మినహా ఐరోపాఖండములో నివసించుచున్నంతమంది ప్రజలు భారతదేశములో నివసించుచున్నారని, భారతదేశమంతయు ఏకమగుటకిదియే ప్రథమమని, సంస్థానములు కూడ భారతదేశములో కలిసివోయెనని డా॥ రాజేంద్రప్రసాదుగారు చెప్పిరి

ఒక రాజ్యాంగవిధానమును నిర్మించిన మాత్రమున లాభములేదని, దానిని అమలు చేయువారు నిజమైన పరిష్కర్తలుగాను దేశసేవకులుగాను వున్నప్పుడే దానివల్ల ప్రయోజనము కలుగునని రాజ్యాంగ విధానమును సరిగా అమలుచేయువారిని తయారుచేయుట విద్యాసంస్థల విధ్యుక్త ధర్మమనిరి ప్రజాసత్తాత్మక వ్యక్తులపై ఆధారపడియున్నదనీ, సంఘము అనేక వ్యక్తులకలయికయే గనుక సంఘక్షేమము వ్యక్తుల క్షేమముపై ఆధారపడియున్నదనిరి ఈ కారణముచేత మన రాజ్యాంగ విధానమునకు తగిన పౌరులను తయారుచేయు విద్యావిధానము డవలెనని బ్రిటిష్ పరిపాలనా సమయములో వ్యక్తులకేకాక జాతులకు సైతం ప్రతిష్ఠలు సంపాదించినప్పటికి జాతీయాభివృద్ధికి తోడ్పడజాలక పోయెనని శాస్త్రజ్ఞులు బాగా అభివృద్ధియైన గోజాలలో మన దేశము శాస్త్రజ్ఞానాభివృద్ధికి తోడ్పడజాలక పోయెనని ఇట్టివే శాస్త్రజ్ఞులు కనగొన్న క్రొత్త విషయములద్వారా మన దేశ వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధికి తోడ్పడు అవకాశము కూడ మనకు లేకపోయెననిరి మన విద్యావిధానము కేవలము గుమాస్తాలను తయారు చేయునదిగా మాత్రమే యుండెనని ఇప్పుడు మనకు స్వాతంత్ర్యము చేకూరుటచే విద్యావిధానమును మార్చుట మన కర్తవ్యమనిరి మన దేశములో చాల శాలలనుండి విద్యాబోధ విదేశీయభాషలో జరగుచున్నదని చెప్పుచు యిప్పుడు మాతృభాషలో విద్యాబోధ జరుగవలెననిరి ఆంగ్లమును పూర్తిగా తొలగించవలెననుట తమఉద్దేశ్యము కాదని రాజేంద్రుడు చెప్పుచు దాని ద్వారా విద్యను బోధించరాదనిరి హిందీ జాతీయభాషగా అంగీకరింప బడియుండుటచేత హిందీ మాట్లాడెని రాష్ట్రముల వారు హిందీ భాషను వంటనే నేర్చుకొనవలెననిరి హిందీ భాషాప్రాంతములందలి విశ్వవిద్యాలయములు, సాగర విశ్వవిద్యాలయము వంటివి అదినుండి అంతమూరకు హిందీ భాషలోనే బ

గ్లాక్సో
BABY FOOD
No 1

అమ్మకము

ఒ జనలు పరిశ్రుత్త కల్యాణి పవరు డికార్టి కేటర్లు స్టోను సెపరేటర్లతో సహా కంప్లీటు గ టకు 75 నుండి 80 బస్తాల వరకు పేరుకెనగకాయలు ఆడునవి, పెద్ద సైజువి, బెజవాడ మా రెడీ స్టాకు నుండి సప్లయిచేయగలము కల్యాణి హోండ అంకు పవరు డికార్టి కేటర్ల (చిన్న సైజువి) కూడ రెడీ స్టాకునుండి సప్లయి చేయగలము.

ధరలకు మిగతా వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయవలెను

జె. ఖుశాల్‌దాస్ అండ్ కో.

పోస్టు బాక్సు నెం 15,
విజయవాడ



సంపూర్ణమైన పప్పుల మరలు

ఇనప చట్రంమీద అమర్చబడిన మా ఈ మర వలన శ్రమం చెయ్యటం సులభంగా జరుగు కుంది చక్కని పనితనంతో నిర్మింపబడింది ఉత్తరము ఇంగ్లీషులో వ్రాయండి

యూనియన్ ఇండస్ట్రియల్ వర్క్సు,
బియ్యం పప్పు మిల్లుల మెషనరీ తయారు చేయువారు
దేవాను రోడ్డు (రాణా) బి బి సి ఐ రైల్వే



ఆటోమాటిక్ ఎలెక్ట్రిక్ ఎంపులు
లోతు లేని బావులకు

MYERS

నీళ్ల యెద్దడి ఒకసమస్య కాదు

నీళ్ల యెద్దడిగాని తక్కువ జరిగి క్రింద నీళ్లువచ్చుటగాని మయర్సు ఎంపు గల వారికి సమస్యయే కాదు అమోఘమైన ఎంపుల్లయికి మయర్సు ఎంపుపై ఆధారపడవచ్చును అమ్మకము తర్వాత మేము సర్వీసు చేయుదుము

వాటర్ సప్లయిస్పెషలిస్ట్సు లిమిటెడ్,
23-24 సెకండ్ లైన్ బీచి, మద్రాసు
టెలిగ్రాం Pumpmen ఫోన్ 4835

Edited Printed & Published by
S Sambhu Prasad at the Andhra Pa rika
Prass No 7 Thambu Chetty St Madras

కాంగ్రెస్ అర్హతా సభ్యత్వము

ఆంధ్ర కాంగ్రెస్ ప్రముఖుల ప్రకటన

తణుకు, జనవరి 16 ఆంధ్రలో ప్రముఖ కాంగ్రెస్‌వారు యిన చెలుకు వాడ వెంకటనరశింహం, కొప్పర్లి గోపాలరావు, ముదిగంటి జగ్గన్నశాస్త్రి, అయ్యగారి వీరేశ్వరరావు, శీని రామారావుగార్లు కలిసి యీ దిగువ ప్రకటన చేస్తున్నారు

"పత్రికలలో వివిధజిల్లాలు జేర్పించిన లక్షలకొలది యున్న 'అర్హతా సభ్యత్వపు జాబితాలను పరిశీలించితే ధనికవర్గము కాంగ్రెస్ సంస్థను చేజిక్కించుకొని రాబోయే యెన్నికలలో అధికారమును హస్తగతము చేయు ప్రయత్నములో సఫలమైనదని బుజువగుచున్నది ఈ 'అర్హతా సభ్యత్వపు' మిషతో జాతీయ పోరాటములో సర్వము అర్పించిన నిజమైన కాంగ్రెస్ సేవకులు అజ్ఞాతవాసములో పడిపోయిరి పరిస్థితు లిట్లాఉంటే కాంగ్రెస్ పతనం అగుటకు సందేహ మేమీ లేదని చెప్పకతప్పదు

అయితే కాంగ్రెస్‌ను ప్రస్తుత క్లిష్ట పరిస్థితులనుండి ఉద్ధరించగల్గిన వ్యక్తి ఒక్క సర్దార్ పటేలేనని మా ధృఢ విశ్వాసము ఇందుకు ఆయన కేంద్ర ప్రభుత్వ బాధ్యతలనుండి వైదొలగి కాంగ్రెస్ నాయకత్వం వహించవలెను" చెలుకువాడ వెంకట రసింహం, కొప్పర్లి గోపాలరావు, ముదిగంటి జగ్గన్నశాస్త్రి అయ్యగారి వీరేశ్వరరావు, శీని రామారావు గారలు సర్దార్ వల్లభాయి పటేలు, పండిట్ జవహ్రలాల్ నెహ్రూ, డాక్టరు రాజేంద్రప్రసాదు, డాక్టరు పట్టాభి, ఎన్ జి రంగా, టంగుటూరి ప్రకాశం పంతులుగార్లకు, కాంగ్రెస్ అర్హతా సభ్యత్వము జేర్పించుటలో ధనిక వర్గము చేసిన అన్యాయములు తెల్పుచు, వటిని రద్దుచేసి ప్రాథమిక సభ్యత్వము మీద కాంగ్రెస్ ఎన్నికలు జరిపించి, కాంగ్రెస్ సంస్థయొక్క ప్రతిష్టను కాపాడవలసిందని కోరుతూ తంతులు పంపారు (స్వ వి)

బందరులో ధనుర్మాసగాన సభల ముగింపు

బందరు, జనవరి 16 బందరు కొడుగుపేటలోని మహిళా మండలివారిచె ధనుర్మాసారంభమునుండి నిన్నటివరకు గాన సభలు నృత్యములు, హరికథా కాలక్షేపము జయప్రదముగా జరుపబడిన విచి॥యం సుబ్బలక్ష్మి, చే॥ భాగవతారిణి, (10 సం॥ల) సీతాకళ్యాణం వారికథ చెప్పి పట్టణవాసుల మెప్పును పొందెను పెక్కుమంది బహుమతుల నిచ్చిరి కె శేషుబాయి, జయంతి వసంతాదేవి, యస్ ఆర్ విజయలక్ష్మి, మచ్చర్ల వరలక్ష్మి చల్లపల్లి సీతారామమ్మ తురగామ్మరితి శేషుబాయి, రాయపాటి మారుతి, అన్నావరుల శారదాదేవి, సుమతీ దేవిగార్లును, లక్కరాజు శేషాచల శర్మగారున్ను, అవధాన శిరోమణి శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారి దహిత్రి చి॥ కె॥ కృష్ణవేణమ్మ, సబ్బినీసు మాలతీదేవి, జూతారి అరుంధతీగారల గాత్ర సంగీతాచ్చేరీలను మోతే వసుంధరాదేవి, మాస్టర్ రమేశ్, బీనా కుమారి అనురాధ, జొన్నలగడ్డ ఆనందయం కాంచనం కోమలకుమారి, అడిపాసు భద్రాదేవి భరతనాట్య ప్రదర్శనములును జరిగినవి నిన్నటిరోజున బందరు సబ్ జడ్జీ ఎ రంగనాథం చెట్టిగారు ఉపన్యసించుచూ, గాయకులను, నృత్యము చేసినవారిని కొనియాడుచూ, నవీనకాలమునకు తగినట్లుగా తలిదండ్రులు తమ బాలబాలికలకు లలిత కళాపోషణ చేయించుట ముదావహమని అన్నారు ఈ విధముగా ప్రవీణులచే తరిఫీదు చేయించిన, దాక్షిణాత్యులవలె ప్రతిభాశీలురు ఆంధ్రులలోకూడా వందలమంది తయారగుటకు మంచి అవకాశ మున్నదని చెప్పుచూ, బందరులో గానసభ లేకుండుట కడు శోచనీయముగా యున్నదనియూ గడగాన సభలు కొలదిసం॥ములే జర్గి పేరులేకుండా పోయినవని తెలియుచున్నదనియూ, ద్రవ్యమే ప్రధానముగా లెక్కించక తక్కువ ధనముతో స్వల్ప ఖర్చులతో గానసభ నెలకొల్పుటకు మార్గముల తెల్పి, త్వరలోనే పురములో గాన సభ ఏర్పాటు చేయుటకు ప్రయత్నములు చేయాలనీ, దానికి కామకూడ కృషిచేయదమని పల్లడించిరి మహిళా మండలివారు లలిత కళాపోషణకు చేయుచున్న కృషిని మెచ్చుకొనిరి రా॥ మురగంట శేషాచార్యులుగారి కృతజ్ఞతా వందనములతో సభలు ముగిసెను (స్వ వి)

ఉద్యోగ నియామకములు

చెన్నపట్నం, జనవరి 17 రెవిన్యూ బోర్డు మెంటసభ్యుడు రంగనాథన్‌గారు జనవరి 10 నుంచి సెలవుపై వెళ్ళుచున్నందున వి ఎస్ కుద్వాగారు ప్రధానసభ్యుడుగను, హెచ్ జాడీగారు రెండోసభ్యులిగన, సత్యనారాయణగారు సెలవుపుంచి రాగనేమాడు సభ్యునిగననియమింపబడికి,

పుసులూరి కోదండ రామయ్యగారికి సన్మానము

ఏలూరు, జనవరి 12 పశ్చిమ గోదావరి జిల్లానుండి భారతరిపబ్లిక్ పార్లమెంటు సభ్యుడుగా ఎన్నిక అయిన పుసులూరి కోదండరామయ్యగారి గౌరవార్థము జిల్లా కాంగ్రెసు సంఘమువారు ఈ సాయంకాలము తెనేటివీధి జేసిరి మాల్పూగ చుర్కమ్మ, చుండూరుర త్తమ్మ, మాగంటి సీతారామదాసు, శీర్ల బ్రహ్మయ్య, దుగ్గిరాల రాజశేఖరరావు, వడ్లపట్ల గంగరాజు దంతూరి నారాయణరాజు, నడింపల్లి తిరుపతిరాజు, గొట్టుముక్కల రామచంద్రరాజు, చింతలపాటి మూర్తిరాజు, ఉద్దరాజు సూర్యరాజు, కేం అప్పలస్వామి, ముల్లంగి రామకృష్ణారెడ్డిమున్నగు వారు విందులో పాల్గొనిరి

జి కాం అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రాజుగారు పుసులూరి కోదండరామయ్యగారి దేశసేవ త్యాగశీలతలను ప్రశంసించుచు మాట్లాడిరి

గొట్టుముక్కల రామచంద్రరాజు, మాగంటి సీతారామదాసు, ముల్లంగి రామకృష్ణారెడ్డి మూల్పూరు చుర్కమ్మ వడ్లపట్ల గంగరాజు, శీర్ల బ్రహ్మయ్య, ఇందుమూరి సత్యనారాయణరాజు, నంబూరి శ్రీనివాసరావుగార్లు కూడా మాట్లాడిరి

కోదండరామయ్యగారు జవాబిస్తూ తాము తమ సభ్యత్వహోదాలో వీలైనంత సేవజేయ ప్రయత్నిస్తామనీ, ఏనాడు తాను ఆశించుందుపయోగపడుట లేదని గ్రహించెదరో ఆనాడే రాజీనామా యిచ్చెదననీ అన్నారు (స్వ వి)

నిడదవోలులో సన్మానం

నిడదవోలు, జనవరి 16 భారత రిపబ్లిక్ పార్లమెంటుసభ్యులు పుసులూరి కోదండరామయ్యగారు పశ్చిమ గోదావరి జిల్లాలో సంచారము చేయుచుమా నేడుదయం తణుకునుండి యిక్కడకు విచ్చేసిరి కూచిమంచివారి మేడలో కోదండరామయ్యగారి గౌరవార్థం స్థానిక కాంగ్రెసు నేరకులు అనిశింగరాజు సత్యనారాయణగారు అల్పాహార విందొసంగారు అనంతరం మడిపల్లివారి సత్రంలో తాడిమేటి కుటుంబశాస్త్రిగారి అధ్యక్షతను సన్మానసభ జరిగెను కోదండరామయ్యగారి దేశసేవను ప్రశంసిస్తూ పసులూరు ప్రసంగించారు కోదండరామయ్యగారు మాట్లాడుచూ తమను యెన్నుకొన్నవారి కృతజ్ఞత తెల్పి తమను పార్లమెంటుసభ్యులుగా యెన్నుకొన్నవారు లేకున్నను తమ ఆశయము సేవయే యని అనిరి

వి జె. గుప్తగారికి విందు

విశాఖపట్నం, జనవరి 12 భారత పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక అయిన వి జే గుప్తాగారి గౌరవార్థం నిన్న సాయంత్రము స్థానిక పురమందిరంలో అల్పాహారవిందు చేయబడింది తెన్నేటి విశ్వనాథం, కొల్లూరి వీరభద్రరావు, యం యల్ సి గార్లు గుప్తాగారిని అభినందిస్తూ ప్రసంగించారు

గంజాం ఆంధ్ర హరిజనసభ

గంజాం హరిజన మహాసభ మొన్న కలకత్తాలో కొత్తపల్లి పరపయ్యగారి అధ్యక్షతను జరిగింది తర్వాత శ్రీ దర్శాసి నాగభూషణముగారి అధ్యక్షతను అనేక విషయాలు మాట్లాడుచూ, కలకత్తాలో వివిధ శాఖలుగాయున్న హరిజనసంఘమును యొకచేరి, కేంద్రసంఘముగా స్థాపించుట మనియు నుడివిరి దర్శాసి నాగభూషణం, ఎం వీరాస్వామి, తిరుగానతుంబనాథం, బాగగారక్యగార్లు హరిజన పరిస్థితులను గురించి ప్రసంగించారు వందనములతో సభముగించారు

కృష్ణాజిల్లాబోర్డుఅధ్యక్షునకు పెడనలో సన్మానము

బందరు, జనవరి 14 కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షులు కాకాని వెంకటరత్నంగారు బందరు తాలూకాలో పర్యటనము చేస్తూ మొన్న పెడనగ్రామమునకు విచ్చేసిన సందర్భంలో పెడ పౌరులు వారికి సన్మానపత్రమును విచ్చేసిరి కూచిమంచివారి మేడలో కోదండరామయ్యగారి గౌరవార్థం పురప్రముఖులు అల్పాహార విందొసంగారు స్వ వి

జ్యోత్స్నా సమితి వార్షికోత్సవం

గుంటూరు జిల్లాకలెక్టరు అధ్యక్షతను సభ

గుంటూరు, జనవరి 16 జ్యోత్స్నా సమితి చతుర్థ వార్షికోత్సవము శ్రీ ఏకాదండయపంతుల హాలులో గుంటూరు జిల్లా కలెక్టరు నిడుమోలు కనకసుందరంగారి అధ్యక్షతను 14, 15 తేదీలలో సంక్రాంతి పండుగ నాడులలో జరిగినది అనేకమంది సాహితీపరులు, పలువురు కవిప్రముఖులు సభలకు విచ్చేశారు సమితితరపున కవులందరికిని పండిత శాల్వము బహూకరించారు

విమర్శానంద భారతీస్వామిగారు కవిత్వము, భావము అనపదమునకు అర్థము విపులీకరించుచు, ఒక అర్థములో భావము అనగా ఉనికిఅనియు యింకొక అర్థములో భావము అనగా తలంపుఅనియు అందువలన వ్యక్తియొక్క ఉనికినిబట్టి అతని భావము లుండుననియు ఆ భావములను వ్యక్తపరచుటయే కవిత్వమనియు, కాబట్టి భావములేని కవిత్వముండుటకు వీలులేదనియు, యీ కళలన్నియు సాధనములనియు అన్నారు సాధనములద్వారా భావములను వ్యక్తపరచు చుండుమనియు, ఏ భావం వ్యక్తపరచుకో దలచుకున్నామో ఆ భావమే కనపడవలెను కాని, ఆ సాధనం కనపడకూడదనియు, ఎవరెవరి మనస్తత్వాలనుబట్టి స్వభావాలనుబట్టి అటువంటి రకమైన కావ్యాలు తయారవుతాయన్నారు

దేశరాజు కృష్ణశర్మగారు సభను ప్రారంభిస్తూ కవిత్వ లక్షణముల వివరించి నన్నయ్యమొదలు ఈ నాటివరకు తెలుగు కవిత్వపు పోకడల విపులీకరించారు

కనకసుందరంగారు ప్రసంగిస్తూ కవిత్వంలో పురాతనంఅని నవ్యత్వంఅని అప్పుడప్పుడు మాటలు విన్పిస్తున్నాయనీ, కవిత్వం నిత్యనూతననీ అన్నారు

జంధ్యాల పాపయ్యశాస్త్రి, పిల్లలమర్రి వెంకట హనుమంతరావు, ధనికుధరం వెంకటాచార్లుగార్లు కవిత్వము - సంఘము అను శిల్పకమీద వివిధ వృక్షములనుండి తమ భావములను వెలడిచేశారు మర్యశ్రీ పండిత పూర్ణ ప్రజ్ఞాచార్లవారు కాళిదాసు కావ్యత్రయం అను విషయంగూర్చి విపులంగా ముచ్చటించారు వావిలాల సోమయాజులు, వై మృత్యుంజయశర్మ, పంగనామముల వెంకటేశ్వర ప్రసాదరావు దామరాజు పుండరీకాక్షుడు, ముదిగొండ వీరభద్రమూర్తి, మద్దూరిసాలయ్య, అక్కిరాజు చంద్రమౌళీశ్వరరావు, మిన్నికంటి గురునాథశర్మ, అంబటిపూడి నరసింహశర్మగార్లు తమ తమ రచనలుచదివి వినిపించారు రాయసం సుబ్బారావుగారి మంగళగీతంతో సభ జయప్రదంగా ముగిసింది (స్వ వి)

త్యాగరాజ వర్ధంతి వుత్సవాలు

విజయనగరం

స్థానిక శ్రీ విజయరామ గానకళాశాల విద్యార్థిసంఘం త్యాగరాజ మహోత్సవములు ఈనెల 9 నుంచి 11 వరకు జరిపిరి ప్రతిరోజు ఉదయం శ్రీ త్యాగరాజులవారి పూజ, సరస్వతుల వెంకట్రావు, పుల్లెల పేరి సోమయాజులు, యండమూరి రామారావు, బెంకిలి సోమరాజు డి సూర్యప్రభ, ఆర్ శకుంతల, జి రమణమ్మ ఎ సత్యవాణి, షి సుశీలాదేవిగార్ల పాట కచేరీలు, కళాశాల విద్యార్థినుల బృందగానములు జరిగెను

రూడవదినము సాయంత్రం ద్వారం భావ నారాయణరావుగారు శ్రీ త్యాగరాజస్వామి సంగీతానికి చేకూర్చిన శోభను గురించి ముచ్చటించిరి అటుపిమ్మట సంగీతరత్నాకర, సంగీతకళానిధి శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి కచేరిజరిగెను మార్దంగికాగ్రేసర కోలంక వెంకట్రాజుగారు పాల్గొనిరి విద్యార్థి సంఘ కార్యదర్శి యల్ జయరామచౌదరి కృతజ్ఞతాభివందనములతో కార్యక్రమం ముగిసెను

ఒంగోలు

శ్రీ త్యాగరాజ ఆరాధనమహోత్సవములు యీ 4 తేదీనుండి 10 వ తేదివరకు బందా కోటయ్యగారి త్యాగరాజమందిరమున జరిగెను చెంబై వైద్యనాథభాగవతార్‌గారు తమబృందముతో వచ్చి పాల్గొనిరి ఆంధ్రదేశమున పేరుగాంచిన పలువురువిద్వాంసులు పాల్గొనిరి

గదులు కట్టించాలనియు, బోర్డు హిందూ బాలుర పాఠశాల భవనాభివృద్ధికి హైకోర్టు ఇంజనీరుగారు ఆమోదించిన అంచనాలను ఈ సం॥ను ఆచరణకు గొనివచ్చునట్లుత్తర్వు నీయవలెననియు సన్మానపత్రంలోకోరారు అధ్యక్షుడు సమాధానమిచ్చుచూ పెడనవారల కోర్కెలను సాధ్యమైనంతవరకు నెరవేర్చుటకు ప్రయత్నముచేసెదనని తెల్పిరి అధ్యక్షుని గౌరవార్థం పురప్రముఖులు అల్పాహార విందొసంగారు స్వ వి

శ్రీమన్ మధ్వ సిద్ధాంత అభివృద్ధి కారిణీ సభ

46 వ వార్షిక సమావేశం

మన్నార్గుడి, జనవరి 14 శ్రీమన్ మధ్వ సిద్ధాంత అభివృద్ధి కారిణీ సభ 46 వ సమావేశము మన్నార్గుడి తాలూకా తెంపరైను గ్రామంలో జనవరి 10 నుండి 14-వ తేదీవరకు ఉత్తరాది మఠ స్వాములు శ్రీ సత్య ప్రమోద తీర్థ స్వాముల అధిపత్యమున జరిగినది ద్వైత అద్వైత విశిష్టాద్వైత మతముల పండితులు ఆహ్వానింపబడిరి విద్యార్థులకు తత్వశాస్త్ర విషయములందు సంస్కృతములోగాను పరీక్షలు జరిగి పరిశారి అర్హతిలు బట్టి పారితోషికము లివ్వబడిరి

సభకు హాజరైన వారికి గడుపాయమైన ఏర్పాట్లు గావింపబడెను ఇండియా పార్లమెంటులో ప్రభుత్వము ప్రవేశపెట్టియున్న హిందూ స్మృతి బిల్లు మొత్తం మీద హిందువులకు ముఖ్యముగా పూర్వాచారులకు ప్రతికూలముగా నున్నందున అట్టి శాసనం చేయరాదని ఆక్షేపిస్తూ మహాసభ వారు ఒక తీర్మానము గావించిరి

భీమడోలుఫిర్కా వ్యవసాయ కూలీ యూనియన్ సభ

నూరపర్రూడెం, జనవరి 16 భీమడోలు ఫర్కా వ్యవసాయ కూలీ యూనియన్ మహాసభ పేరులహర్మయ్యగారి అధ్యక్షతను మొన్నయిక్కడ జరిగింది రాష్ట్ర కమిటీ సభ్యులు నంబూరి శ్రీనివాసరావుగారు సభను ప్రారంభిస్తూ, వ్యవసాయ కూలీలందరు సంఘాలలోచేరి నిర్మాణయుతంగా చట్టబద్ధంగా తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు

కూర్మయ్యగారు మాట్లాడుతూ పేదలకు యింకా స్వరాజ్యం రాలేదని, చాలకాలముండి భూమిలేని పేదరైతులు సాగుచేస్తున్న భూములను రాజకీయబాధితులు కివ్వటం న్యాయంకాదనీ, అన్నారు అనంతరం చేవులడ్డ ఏసుపాదం, డా॥ వి సుబ్బారావు, మాతంగి లక్ష్మయ్యగారలు కూలీందరు ఐకమత్యముతోనండి సాంఘిక వైజ్ఞానిక రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్బోధించారు

వ్యవసాయ కూలీలు 1947 సంవత్సరమునకు పూర్వంనుండి సాగుచేస్తున్న భూములను రాజకీయబాధితులకివ్వరాదనీ, జమీందార్లనుండి ప్రభుత్వం స్వాధీనంచేసుకొన్న భూములను వ్యవసాయ కూలీలకు వలస ప్రణాళిక ప్రకారం యివ్వాలనీ, ప్రభుత్వం కుమారప్పకమిటీ సిఫార్సులను ఆమోదించాలని తీర్మానాలు చేశారు

హైద్రాబాద్‌లో బియ్యం ప్రత్తి, నువ్వుపంటలు

హైదరాబాదు, జనవరి 16 హైదరాబాదు సంస్థానంలో బియ్యం, ప్రత్తి, నువ్వులు ఈ క్రింద చూపబడిన విధంగా పండగలవని లెక్కలు తెలుపుతున్నవి

బియ్యం 1949 50 సం॥ లో 9, 78, 000 ఎకరాలలో పైరు వేయబడగా 3, 17 వేల టన్నుల బియ్యం లభించగలదని అంచనా అక్రిందటి ఏడు కంటె 1,44, 000 ఎకరాలు ఎక్కువ సాదయినందున 72 వేల టన్నులు ఎక్కువ పండగలదు

ప్రత్తి 14 లక్షల ఎకరాలలో ఖరీఫ్ పంట వేయబడింది అక్రిందటి సంవత్సరం కంటె రెండు లక్షల ఎకరాలు ఎక్కువగా ప్రత్తి వేయబడింది కాని అధిక వర్షాలవల్ల ఆదిలాబాద్, పర్భాని, నాందేడ్ జిల్లాలలో ఈ పంట ఆసకున్నంత బాగాలేదు

నువ్వులు — 6,36, 000 ఎకరాలలో ఈ పంట వేయబడింది 37, 250 టన్నులు పండగలదని అంచనా 1948-49 కంటే 31 వేల ఎకరాలు తక్కువ వేయ బడినందున 6 వేల టన్నులు తక్కువ పండగలదని అంచనా కట్టబడింది

సత్తెనపల్లి తాలూకాలో పశువ్యాధులు

సత్తెనపల్లి జనవరి 15 ఈ తాలూకా యంతయును పశువులకు గాలికుంటవ్యాధి విపరీతముగా వ్యాపించియున్నది సుమారు మూడువేలు పశువులకు యీ వ్యాధి సోకినది పంటల ఊడ్పుకాలమగుటచే పశువులయందు భారత దేశపుడి రైతులకు ఆందోళన కలిగించుచున్నది ఈ వ్యాధి నివారించుటకు టీకాలు వేయుపద్ధతి లేదని పశువైద్యులు తెలుపుచున్నారు ప్రజలు ఆందోళన పడుచున్నారు

తిరుపతి దేవస్థాన కమిషనరుకు సన్మానం

తిరుత్తని, జనవరి 15 తిరుపతి దేవస్థానముల కమిషనరుగా నియామకమైన చలికాని అన్నారావుగారి గౌరవార్థము స్థానిక తిరుపతి దేవస్థానం ఎస్టేటుఉద్యోగులు మొన్నటిదినము విందుచేసి వారిని సన్మానించారు అధికార అనధికార ప్రముఖులేకులు యీ సన్మానమున పాల్గొన్నారు

రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంపై ఆరోపణలు

విజయవాడ, జనవరి 17 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దుచేసి, క్రమ పద్ధతులమీద నూతన కార్యవర్గమును ఏర్పాటు చేయవలసిందని అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిని కోరుతూ తయారుచెయ్యబడిన మహజరును విజయవాడ కాంగ్రెస్ సేవకులు పండ్రంగి శేషగిరావుగారి అధ్యక్షతను ఆంధ్ర పార్లమెంటు భవనంలో సమావేశమై ఆమోదించారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రస్తుత కార్యవర్గము కుంటత్వాన్ని రెచ్చగొడుతూ ఆంధ్రులలో అసైక్యత కలిగిస్తున్నదని మహజరులో ఆరోపించబడింది మహజరులోనిఅంశాలనుస్వయంగా తెలియజేయటానికి కాంగ్రెస్ కార్యవర్గం వద్దకు రాయభారంతీసుకొనివెళ్లుటకు సమావేశాధ్యక్షులకు అధికార మొసంగబడింది

పెదకూరపాడు ఫిర్కా యువజనుల సభ

అత్తలూరు, జనవరి 14 పెదకూరపాడు ఫర్కా యువజన గ్రామీణ కాంగ్రెసు ప్రథమ మహాసభ పెనుముచ్చు హనుమంతరావుగారి అధ్యక్షతను జరిగెను దరువూరి వీరయ్యగారు ప్రారంభోపన్యాసము చేసిరి మూడువేలమంది ప్రజ హాజరైరి మల్లెల సుబ్బారావుగారు వచ్చినవారికి స్వాగతంచెప్పిరి కంభంపాటి బుర్రకథ దళంవారు ప్రార్థన జపరి జె పి రంగాగారు ప్రసంగించినమీదట తిప్పిరెడ్డిప్రభాకరెడ్డిగారు, పున్నవ లక్ష్మీనారాయణగారు రచించిన, సోది చాటువులు, సుద్దులు చదివిరి శిస్తుమీరకు అప్పుగా వసూలు చేయాలన్న ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, వ్యవసాయపరికరముల సరఫరా చేయ లసిందని కోరుతూ తీర్మానాలు చేసిరి సభానంతరం కంభంపాటి బుర్రకథ దళంవారు బోనకథ చెప్పారు

మరణశిక్షయావజీవశిక్షగా మార్పు

చెన్నపట్నం, జనవరి 17 విశాఖపట్టణంజిల్లా దుగ్గసాగరం అనే గ్రామమున 8-6 49 వ తేదీని సబన వీరన్న అను నతడు తనభార్య సుబన అచ్చమ్మను గొంతుకోసి హత్యచేసిన నేరమునకు విశాఖ సెషన్సుజడ్జి మరణశిక్ష విధించియుండెను ముద్దాయి హైకోర్టులో అపీలుచేయగా న్యా॥ గోవిందమీనన్, న్యా॥ ఒషీర్ అహ్మద్ సయ్యద్‌గార్లు శిక్షను ఖాయపరుస్తూ మరణశిక్షను యావజ్జీ శిక్షగా మార్చిరి

కావలెను

గుంటూరు గవర్నమెంటు హెడ్డు క్వార్టర్సు హాస్పిటలు నర్సింగ్ కామను మెస్సుకు ఒక III గ్రేడు హౌసు కీపరు కావలెను జీతము రు 15-70 ఇతర వయములకారకు ఈ దిగువ పత్రికచేసి వారి వ్రాసి తెలుసుకొనవలెను

S SUNDARARAJAN MBBS
District Medical Officer Guntur

ప్రకటన

హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు బోర్డు, మద్రాసు

భారత రిపబ్లికు సంస్థాపనా సందర్భమున 25-1-50 27-1-50 తేదీలను దేవాలయములలో తగినరీతిని ఉత్సవము జరిపించవలెననియు, ప్రత్యేకముగ దీపాలంకరణ, విద్యుద్దీపాలంకరణ, అలంకరణ, ప్రత్యేకముగ పూజలు, ప్రార్థనలుకూడా ఏర్పాటు చేయవలెననియు చేసిన ఏర్పాట్లనుగురించి రిపోర్టు పంపవలెననియు హిందూ రెలిజియస్ ఎండోమెంట్సుబోర్డు అగ్రహారములు సర్వదేవాలయాధికారులను కోరుచున్నారు

ప్రకటన

వీరవిల్లితాలూకా చిన అప్పన్న పాలెంలోని నిమ్మల పోతురాజు అను నాతండ్రి సుమారు 10 నెలలనుండి మతిస్థిమితములేక తిరుగుచు సుమారు 5 మాసములు విశాఖపట్నం మెంటలు ఆసుపత్రిలో యుండెను ప్రమాదస్థితి తప్పెనుగాని స్వతంత్రముగా వ్యవహరించుటకు శక్తిలేక తిరుగుచున్నాడు ఆయనతో ఎవ్వరు ఎట్టి వ్యవహారములు చేసిననూ మమ్ముగాని మా కుటుంబీకులనుగాని బంధించవని నిండుమూలముగా అందరకు తెలియచేయబడినది

29 12 49 నిమ్మల అప్పారావు, చినఅప్పన్నపాలెం



SHOCK-PROOF!
WATER-PROOF & STAIN-PROOF!

శుభ్రమైన చలువ...

ఏదంటే OK చలువే!

OK
ఓకే బట్టల బిళ్ళ

తయారుచేసినది ఈస్టు ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ మద్రాసు